



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 22-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 296 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## 15 సంవత్సరాల తర్వాత అవిశ్వాసం పెట్టి

# నిలదీశా

- మోదీ చేస్తున్నది తప్పు.. అన్యాయం
- అందుకే అవిశ్వాసం పెట్టా
- ప్రధాని పదవిలో ఉండి అబద్ధాలు మాట్లాడవచ్చా
- మెజారిటీకి, నైతికతకూ ఇది పోరాటం
- అవిశ్వాసానికి మద్దతిచ్చిన వారికి కృతజ్ఞతలు
- ఢిల్లీలో మీడియాతో చంద్రబాబు



దిల్లీ : పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వానికి సంఖ్యాబలం ఉందని తెలుసని.. అయినా తాము అవిశ్వాస తీర్మానం పెట్టామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. దిల్లీలో చంద్రబాబు జాతీయ మీడియాతో మాట్లాడారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందూ ఏపీ ప్రజలకు న్యాయం చేయడంలో సహకరిస్తారని ఆశిస్తున్నానన్నారు. 15 ఏళ్ల తర్వాత తామే అవిశ్వాసం పెట్టామని చెప్పారు. మెజారిటీకి, నైతికతకు మధ్య జరుగుతోన్న పోరాటమిదని పేర్కొన్నారు. ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన కేంద్రం ఆ పని చేయలేకపోయిందని, ఏపీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

తిరుపతి, నెల్లూరులో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చాలాసార్లు కేంద్రాన్ని కోరామని చంద్రబాబు చెప్పారు. దిల్లీని మించిన రాజధాని నిర్మించుకోవచ్చని నమ్మబలికారని.. ఆ తర్వాత పట్టించుకోలేదని అన్నారు. తిరుపతిలో వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీని మరిచి పోయారని విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను

తరువాయి 2లో..

## పోరాటం చేస్తే హోదా ఎందుకు రాదు?

### కేంద్ర వైఖరికి నిరసనగా 24న రాష్ట్రబంద్‌కు పిలుపు

### తెదేపా ఎంపీలంతా రాజీనామాలు చేయాలని డిమాండ్

### వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్



కాకినాడ : అవిశ్వాస తీర్మానంపై శుక్రవారం పార్లమెంటులో జరిగిన సన్నివేశాలను అంతా చూశామని.. రాష్ట్రంపై దిల్లీ పెద్దలకు ఉన్న ప్రేమ చూస్తే చాలా బాధేస్తోందని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. కాకినాడలో జగన్ మీడియాతో మాట్లాడారు. ఏపీపై కేంద్ర వైఖరికి నిరసనగా ఈనెల 24 రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. తెదేపా ఎంపీలంతా రాజీనామాలు చేసి నిరాహార దీక్షలకు కూర్చోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అందరు ఎంపీలు రాజీనామాలు చేసి పోరాటం చేస్తే ప్రత్యేక హోదా ఎందుకు రాదన్నారు.

శుక్రవారం లోక్‌సభలో అవిశ్వాసంపై జరిగిన చర్చలో ప్రత్యేక హోదాపై కాంగ్రెస్, భాజపాలు ఏమాత్రం మాట్లాడలేదని జగన్ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఏపీకి సంబంధించిన అంశాలపై అర నిమిషం కూడా మాట్లాడలేదని విమర్శించారు. హోదా

తరువాయి 2లో..



## అవిశ్వాసం ఎందుకంటే అబద్ధాలు ఆడడానికే..

### ప్రధాని కుర్చీ కోసమే కాంగ్రెస్ వెంపర్లాట .. రాహుల్ కౌగిలింతపై ప్రధాని మోదీ విమర్శలు

షాజహాన్‌పూర్: అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టారని మేం ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పడంలో విఫలమై ఓ అనవసరమైన కౌగిలింత ఇచ్చారని ప్రధాని నరేంద్రమోదీ రాహుల్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షం ప్రధాని కుర్చీ కోసం మాత్రమే చూస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోజా ప్రాంతంలో నిర్వహించిన కిసాన్ కల్యాణ్ ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ప్రధాని కుర్చీ కోసమే ప్రతిపక్షం వెంపర్లాడుతోంది. ఆ విషయం శుక్రవారమే లోక్‌సభలో నిరూపితమైంది. వాళ్లు దేశం కోసమో లేదా దేశంలోని పేద ప్రజల కోసమో పోరాడటం లేదు. ప్రధాని కుర్చీ కోసం పేదలు, యువత, రైతులను పూర్తిగా

తరువాయి 2లో..

## బీజేపీతో అంటకాగి చివరకు మోసం చేసిందంటూరా?

### జనసేన అధినేత పవన్ కల్యాణ్



హైదరాబాద్: అవిశ్వాసం పరిణామాలపై జనసేన అధినేత పవన్ స్పందించారు. టీడీపీని తీవ్రంగా విమర్శిస్తూ ట్వీట్ చేశారు. ప్రత్యేక హోదాను నీరుగార్చింది ఎవరని పవన్ ప్రశ్నించారు. బీజేపీతో రహస్య ఒప్పందం చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. టీడీపీ ఒక్కసారి గతాన్ని గుర్తుచేసుకుని మాట్లాడాలని పవన్ ట్వీట్ చేశారు. మీ సౌలభ్యం కోసం రేపు ఇప్పుడున్న వైఖరిని మార్చుకోరన్న గ్యారంటీ ఇవ్వగలరా అని టీడీపీని పవన్ సూటిగా

తరువాయి 2లో..

## నిజమైన దోషులెవరో తేలిపోయింది కదా!

### కేంద్ర మాజీమంత్రి, బీజేపీ నేత పురందేశ్వరి



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌కు నిజమైన దోషులెవరో తేలిపోయిందని కేంద్ర మాజీమంత్రి, బీజేపీ నేత పురందేశ్వరి అన్నారు. అవిశ్వాస చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై శనివారం ఆమె స్పందించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దివంగత నేత ఎన్టీఆర్ టీడీపీని స్థాపిస్తే.. ఆ కాంగ్రెస్ మద్దతుతోనే అవిశ్వాసం పెట్టి పార్లమెంట్‌లో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్నిటీడీపీ నాయకులు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. పార్లమెంట్‌లో రాహుల్ ఏపీ ప్రస్తావనే తీసుకురాలేదన్నారు. ఏపీకి ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం కాంగ్రెస్సేనన్నారు. అశాస్త్రీయంగా జరిగిన విభజనలో సీఎం చంద్రబాబుకు భాగం ఉందని ఆరోపించారు. ఏపీకి ఏమడిగినా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లు ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. నిన్న పార్లమెంట్‌లో బీజేపీపై టీడీపీ అబద్ధాలు చెప్పిందన్నారు. దుగరాజుపట్నం ఆలస్యానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, కడప స్టీల్ ప్లాంట్ జాప్యం చంద్రబాబు వల్ల కాదా అని ఆమె ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్ కచ్చితంగా ఇస్తామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయడలేందని, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. చంద్రబాబు అబద్ధాలను ఏపీ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో

తరువాయి 2లో..






ఆడపిల్లలను రక్షించుకోలేక

## సిగ్గుతో ఉరేసుకోవాలి

### హరియాణా అత్యాచార ఘటనపై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు



దిల్లీ: హరియాణాకు చెందిన ఓ మహిళపై నలభై మంది వ్యక్తులు నాలుగురోజుల పాటు అత్యాచారానికి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి పంచ కులలోని మోర్నీ హిల్స్‌లో గల ఓ అతిథి గృహంలో నాలుగు రోజుల పాటు తనను నిర్బంధించి అఘాయిత్యానికి ఒడిగట్టారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా.. ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. ఆడపిల్లలను కాపాడుకోలేని మన అసమర్థతకు సిగ్గుతో ఉరేసుకోవాలంటూ ట్విటర్‌లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

హరియాణాలో మహిళలపై 40 మంది సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. మహిళలపై రోజురోజుకీ పెరుగుతున్న అకృత్యాలను గురించి కొద్ది గంటల క్రితమే పార్లమెంటులో ప్రస్తావించాను. అంతలోనే ఈ ఘటన గురించి తెలిసింది. దేశ ఆడబిడ్డలను రక్షించుకోలేని అసమర్థతను చూసి సిగ్గుతో మనం ఉరివేసుకోవాలి అని రాహుల్ ట్వీట్ చేశారు.

హరియాణాకు చెందిన 22ఏళ్ల యువతిపై కొందరు యువకులు ఈ దారుణానికి ఒడిగట్టారు. అతిథి గృహంలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి నిందితుల్లో

తరువాయి 2లో..

## మత్స్యకారులు గల్లంతు

శ్రీకాకుళం : చేపల వేటకు వెళ్లి తిరిగి వస్తోన్న మత్స్యకారులు ప్రయాణిస్తోన్న పడవ సముద్రంలో బోల్తా పడటంతో ఐదుగురు గల్లంతయ్యారు.

ఈ ఘటన శ్రీకాకుళం తీరంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పది రోజుల కిందట విజయనగరానికి చెందిన కొందరు మత్స్యకారులు ఒడిశాలోని పారాదీప్ తీరానికి చేపల వేటకు వెళ్లారు. ఇంతలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని అధికారులు ఆదేశించారు. దీంతో వేటకు వెళ్లిన వీరంతా తమ స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. స్వస్థలానికి చేరుకోవడానికి ప్రయాణిస్తుండగా

తరువాయి 2లో..




# ప్రాంగణాలు పచ్చదనంతో నిండాలి

: ఎస్పీ పాలరాజ్ అభిలాష



విజయనగరం: అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోను, పోలీస్ క్వాటర్స్ ప్రాంతాల్లోను, దత్తత పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతున్నాదని జిల్లా ఎస్పీ జి.పాలరాజు తెలిపారు.

శనివారం జిల్లా పోలీసులు, జెన్‌టియు విద్యార్ధులు సంయుక్తంగా జెన్‌టియు ప్రాంగణంలో 500 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంగణాలు పచ్చని మొక్కలతో ఆహ్లాదకరంగా తయారుచేస్తామని అన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించే బాధ్యత కూడా మనదే అన్నారు. విద్యార్ధులు మారుతున్న కాలంతో పాటు తమవిజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని వివరించారు. ప్రతి ఏడాది 20వేల మంది విద్యార్ధులు మాత్రమే మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే విద్యార్ధులు తాము చదువుతున్న ఇంజనీరింగ్ మొదటి ఏడాది నుంచి తమ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. అధ్యపకుల సూచనలు, సలహాలు పొందాలని, సలమాలు పొందాలని, ప్రాజెక్టు నిర్వహణలో మెళుకువలు తెలుసుకోవాలని తెలిపారు. అవసరమైతే నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నాని తెలిపారు. విద్యార్ధుల అవసరాలు తెలియజేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో డిఎస్పీ డి. సూర్య శ్రావణ్ కుమార్, జె.ఎన్.టి.యు ప్రిన్సిపాల్ డాక్టర్ రాము, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి.శేషు, జి.రామకృష్ణ విజయనగరం రూరల్ పోలీస్ సిబ్బంది,జె.ఎన్.టి.యుకు చెందిన విద్యార్థినీ, విద్యార్ధులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# 25న రాజశిఖామణికి ఎలయన్స్‌క్లబ్ పురస్కారం



విజయనగరం : పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నే షనల్ జీవితకాల సాఫల్యపురస్కారానికి ఎంపిక య్యారని డిస్ట్రిక్ట్-105 గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ నిర్వహణలోను, సామాజిక బాధ్యతలోను, ఆయన అందిస్తున్న సేవలకు గాను ఈ నెల 25వ తేదీన పోలీస్ శిక్షణా కళాశాలలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నామని ప్రకటనలో పొందుపరచారు.

# నిండుకుండల్లా జలాశయాలు

కొయ్యూరు : లుబ్బర్తి జలాశయం పొంగుతుంది. జలాశయం పొర్లుకట్ట పై నుంచి నీరు ప్రవహిస్తుంది. దీంతో పలు గ్రామాలకు రవాణా ప్రశ్నార్ధకమైంది. మండల వ్యాప్తంగా కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లుబ్బర్తి, కించవానిపాలెం, గింజర్తి రిజర్వాయర్లలో వరద నీరు చేరి నిండుకుండల్లా మారాయి. లుబ్బర్తి జలాశయంలో నీరు అధికంగా చేరడంతో జలాశయం పొర్లుగట్టు పై నుంచి నీరు పారుతుంది. అలాగే గింజర్తి జలాశయంలోకి నీరు చేరుతుంది.

మంప శివారు కించవానిపాలెం జలాశయానికి వరద నీరు చేరుతుంది. ఇక మండల వ్యాప్తంగా పలు కొండవాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. బాలరేవుల, జువ్విరేవుల మధ్య గల రెండు కొండవాగులు పొంగి ప్రవహిస్తుం డటంతో పది గ్రామాలకు రవాణా కొరవడింది. యు.చీడిపాలెం వెళ్లే రహదారిలో వీరవరం వద్ద గల బండిగెడ్డ పొంగడంతో యు.చీడిపాలెం, ఉల్లిగుంట, ఎర్రగొండ, తీగలమెట్ట, పాలసముద్రం, మర్రిపాకలు, తదితర గ్రామాలకు రవాణా పూర్తిగా నిలిచిపోయింది. శుక్రవారం మధ్యాహ్నానికి ప్రమాద స్థాయికి చేరి కొండ వాగు ప్రవహిస్తుంది. అలాగే శరభన్నపాలెం సమీప గానుగలు వెళ్లే రహదారి మధ్యన గల కొండవాగు పొంగి ప్రవహిస్తుంది.

## మొదటి పేజీ తరువాయి

# అవిశ్వాసం పెట్టి నిలదీశా..

మాత్రమే నెరవేర్చాలని ప్రధానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. విభజన సమయంలో ఎన్నో హామీలు ఇచ్చినా.. ఒక్కటీ నెరవేర్చలేదు. కేంద్ర పెద్దలందరినీ కలిసి పలుమార్లు విజ్ఞప్తి చేశామని.. కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు శతవిధాలు ప్రయత్నించామని చెప్పారు.

నాలుగేళ్లు చూశాక.. ఓపిక నశించి కేంద్ర మంత్రివర్గం నుంచి తప్పుకున్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ప్రత్యేక హోదా ఇవ్వొద్దని 14వ ఆర్థిక సంఘం చెప్పిందనడం అవాస్తవమని.. ఆర్థిక సంఘం సభ్యుడు టి.గోవిందరావు అలాంటి సిఫార్సు చేయలేదని చెప్పారని తెలిపారు. రాష్ట్ర విభజనతో నష్టపోయామని.. ఆదుకోమని అడిగితే మాపైనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఎవ్వరికీ ప్రత్యేక హోదా లేదన్నారని.. కానీ ఇప్పటికీ 11 రాష్ట్రాలకు రాయితీలు ఇస్తున్నారని గుర్తుచేశారు. కేంద్రం నమ్మకద్రోహం - కుట్ర రాజకీయాలపై ధర్మపోరాటం చేస్తున్నామని, రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

వైకాపా ట్రాప్‌లో పడ్డారని ప్రధాని సభలో అన్నారు.. నేను ఎప్పటికీ తప్పు చేయను. తెలంగాణతో మేం తగాదాలు పెట్టుకున్నామని మోదీ అన్నారు. కేసీఆర్ పరిణితితో వ్యవహరించారని నన్ను విమర్శించారు. అవినీతి పార్టీతో లాలూచీ పడ్డామని మాపై విమర్శలు చేశారు. సభలో ఆ పార్టీ అధ్యక్షుడు కోర్టులో ఉంటే.. మా ఎంపీలు పార్లమెంట్‌లో ఉన్నారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి మాటలు ఎలా మాట్లాడతారు?. అవినీతిని అంతమొందిస్తామని చెప్పే మోదీ.. గాలి జనార్దన్‌రెడ్డి వర్గానికి టికెట్ ఎలా ఇస్తారు?. నేనెప్పుడూ యూటర్న్ తీసుకోలేదు. మీరు తప్పు చేశారు కాబట్టే నిలదీశా అని చంద్రబాబు అన్నారు.

# పోరాటం చేస్తే హోదా ఎందుకు రాదు?

ఐదేళ్లు కాదు.. పదేళ్లు అన్నవారికి నిన్న పార్లమెంట్‌లో ఆ విషయం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నాలుగేళ్లైనా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. చంద్రబాబు ఆమోదంతోనే ప్యాకేజీ ఇచ్చామని ప్రధాని అన్నారని జగన్ గుర్తుచేశారు. హోదాకు బదులు ప్యాకేజీ చాలు అని చెప్పడానికి చంద్రబాబు ఎవరు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రజల హక్కులను తాకట్టుపెట్టే అధికారం కేంద్రం, చంద్రబాబుకు ఎవరిచ్చారని నిలదీశారు. నిన్న లోక్‌సభలో ప్రత్యేకహోదాకు సంబంధించి ఎంపీ గల్లాజయదేవ్ మాట్లాడిన మాటలు గత నాలుగేళ్లుగా తమ పార్టీ చెబుతున్నవేనని పేర్కొన్నారు. జయదేవ్ మాటలు.. అసెంబ్లీలో మేం మాట్లాడిన మాటలు ఒకసారి చూడాలని కోరారు. అప్పుడు మేం మాట్లాడితే నన్నుఅపహాస్యం చేశారు.. ఇవాళ అవే మాట్లాడుతున్నారు. అని విమర్శించారు. ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు.

# అవిశ్వాసం ఎందుకంటే అబద్ధాలు ఆడడానికే..

మరిచిపోయారు. నాలుగేళ్లుగా మీకోసం నేను సేవలను అందిస్తూ ఉన్నాను. ఏదైనా తప్పు చేశానా? నేను కేవలం పేదల కోసం, దేశం కోసం మాత్రమే పని చేస్తున్నాను. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటమే నేను చేసిన నేరమా!? పార్లమెంటు వేదికగా మాపై అపనమ్మకం కలగడానికి కారణమేమిటని నేను ప్రశ్నించాను. అందుకు సమాధానం ఇవ్వడంలో విఫలమై.. అనవసరమైన కౌగిలింత ఇచ్చారు అని మోదీ రాహుల్‌పై విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలు ఏకమవడంపైనా ఆయన విమర్శలు చేశారు. బురద ఎంత ఎక్కువగా ఉంటే అంతగా కమలం వికసిస్తుందని ఆయన తెలిపారు. అహంకారానికి, అణచివేతకు దేశంలో స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వాలు రైతులకు సహాయం చెయ్యడానికి కూడా ప్రయత్నించలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం చెరకు రైతులు నన్ను కలిసేందుకు వచ్చారు. వారికి ఏవైతే హామీలు ఇచ్చానో వాటిని పూర్తి చేసేందుకు నేను వచ్చాను. చెరకు రైతులకు 80శాతం అదనపు లాభం కలిగేందుకు ప్రభుత్వం చెరకు కనీస ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. క్వింటాల్‌కు రూ.20 నుంచి రూ.275 వరకు రైతులకు చక్కెర కర్మాగారాలు అదనంగా చెల్లించాలని ఆదేశించింది. ఎంతో కష్టపడి పనిచేస్తున్న రైతులకు గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకుంటుంది. మునుపటి ప్రభుత్వాలు సృష్టించిన అడ్డంకులను విచ్ఛిన్నం చేయడానికి మేం ప్రయత్నిస్తున్నాం అని మోదీ వెల్లడించారు.

నెల రోజుల వ్యవధిలో ఉత్తర్‌ప్రదేశ్‌లో మోదీ పర్యటించడం ఇది మూడో సారి. ఈ ర్యాలీ కోసం దాదాపు ఎనిమిది జిల్లాలకు చెందిన రైతులు వచ్చారు. తెదేపా పెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఎన్డీయే ప్రభుత్వం విజయం సాధించిన తర్వాత ఆయన పాల్గొన్న ర్యాలీ ఇది.

# నిజమైన దోషులెవరో తేలిపోయింది కదా!

ఒంటరిగానే పోటీ చేస్తామని పేర్కొన్నారు.

రాజ్‌నాథ్ వ్యాఖ్యలు వ్యక్తిగతం: విశాఖ ఎంపీ హరిబాబు

పార్లమెంట్‌లో చంద్రబాబుపై రాజ్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని విశాఖ పట్నం ఎంపీ హరిబాబు అన్నారు. ఏపీకి కేంద్రం ఏం చేయలేదనేది ప్రచారమేనని, తప్పకుండా రైల్వే జోన్ వస్తుందన్నారు. దుగరాజపట్నం పోర్టు ఏర్పాటు స్థలం చూపించమని ప్రభుత్వాన్ని కోరామన్నారు. స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు అధికారికంగా లేఖలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

దొంగల పార్టీ...

టీడీపీ దొంగల దౌర్జన్య కారుల పార్టీగా మారిందని బీజేపీ అధికార ప్రతినిధి సుదీశ్ రాంబోట్ల మండిపడ్డారు. గతంలో ప్యాకేజీ ఒప్పుకున్న చంద్రబాబు ఎన్నికల కోసం యూటర్న్ తీసుకున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, మళ్లీ గెలిచే పరిస్థితి లేకపోవడంతో ఆయన తప్పులు తమ మీద నెట్టి కాంగ్రెస్‌తో కలిసి గెలుస్తామనే భ్రమలో ఉన్నారని తెలిపారు.

# బీజేపీతో అంటకాగి చివరకు మోసం చేసిందంటారా?

ప్రశ్నించారు. జనసేన సొంత ప్రయోజనాల కోసం పనిచేయదని, ఏపీ ప్రజల హక్కు కోసం పోరాడుతుందని తెలిపారు. ఏపీ అంటే 175 మంది ఎమ్మెల్యేలు, 25మంది ఎంపీలు కాదని.. వీరు మాట్లాడే ప్రతీమాట, చేసే ప్రతీచర్య ఐదు కోట్ల మంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని పవన్ సూచించారు. ఈతరం యువత మేల్కోవాలని, మౌనం పనికిరాదని పవన్ ట్వీట్ చేశారు. గజినీ సినిమా హీరో షార్ట్ టైం మెమొరీ లాస్‌తో ఎలా బాధపడతాడో.. టీడీపీ కూడా కన్వినియెంట్ మెమొరీ లాస్ సింగ్రోమ్‌తో బాధపడుతోందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు.

# ఆడపిల్లలను రక్షించుకోలేక సిగ్గుతో ఉరేసుకోవాలి

ఒకడు తన భార్యను తీసుకువెళ్లాడని బాధితురాలి భర్త పేర్కొన్నారు. నా భార్యకు మత్తు మందులు ఇస్తూ.. జులై 15 నుంచి 18 వరకు అఘాయిత్యాలకు పాల్పడ్డారు. చివరికి ఆమె ఎలాగో ఫోన్ చేసి నాకు సమాచారం ఇచ్చింది. నేను పోలీసులకు చెబుతానని అనడంతో.. ఆమెను విడిచిపెట్టారు. విషయం పోలీసులకు చేరితే చంపేస్తామని బెదిరించారు అని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటన జరిగిన అతిథి గృహం యజమాని సహా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

# మత్స్యకారులు గల్లంతు

ప్రమాదవశాత్తు పడవ బోల్తా పడింది. ఓ రాకాసి అల విరుచుకుపడటంతో వీరు ప్రయాణిస్తు పడవ ఒక్కసారిగా ఒరిగిపోయి సముద్రంలో మునిగిపోయింది.

దీంతో పడవలోని ఎనిమిది మంది మత్స్యకారులు సముద్ర జలాల్లో గల్లంతయ్యారు. వీరిలో ముగ్గురుని నావికా దళ సిబ్బంది రక్షించారు. క్షతగాత్రులను వైద్యం కోసం శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మిగతా ఐదుగురు ఏమయ్యారనే విషయం ఇంకా తెలియరాలేదు. వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

# ఎంవిజిఆర్ ఎఫ్‌వైఎఫ్‌పి బృందం ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



విజయనగరం : స్థానిక ఎంవిజిఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో గల ఎఫ్‌వైఎఫ్‌పి విద్యార్థిబృందం ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా ప్రోజెక్ట్ కితాబ్‌లో భాగంగా విజయనగరం పరిసర ప్రాంతాల్లోని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు నోటు పుస్తకాలను, విద్యా సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కోసం విద్యార్ధులందరూ తమ పాత పుస్తకాలు ద్వారా వచ్చిన డబ్బుతో పాటు కాలేజీ యాజమాన్యాం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. విద్యార్ధులు తమ సమయాన్ని వెచ్చించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని విద్యార్ధుల తల్లిదండ్రులు అన్నారు. చింతలవలస, వెంకన్నపేట, గుండాలపేట, గొండయ్యపాలెం, జొన్నాడ, రీమాపేట, చిట్టిగుంకలాం, వెంకన్నపేట, గాయత్రీనగర్, ముడిదాం, చాకలిపేట, కోరాడపేట, రగుమండ, ఆకులపేట గ్రామాల్లోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్ధులకు నోట్‌పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా 15 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 721 మంది విద్యార్ధులకు పుస్తకాలు పంపిణీ చేశామని విద్యార్థి ప్రతినిధి సాయిమనోహర్ తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.కె.వి.ఎల్.రాజు, వైస్ ప్రిన్సిపల్ డా.వై.ఎం.సి.శేఖర్‌లుమాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్ని మరిన్ని చేసి గ్రామాలను అభివృద్ధి చేయడంలో భాగం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.ఎస్. శ్రీనివాసరావు, ఎఫ్‌వైఎఫ్‌పి ఉపాధ్యాయ కోఆర్డినేటర్ డా.ఎం.సత్యనారాయణ, ఇతర విభాగాల అధిపతులు, విద్యార్థి ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్లం వర్తకులు కాండ్రేగుల రమణ అప్పారావు మృతి



అనకాపల్లి : ప్రముఖ బెల్లం వ్యాపారస్తులు రమేష్ ట్రేడింగ్ కో అధినేత కాండ్రే గుల రమణ అప్పారావు, (69) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. గత 50 ఏళ్లుగా, బెల్లం మార్కెట్‌లో వ్యాపార లావదేవీలు నిర్వహిస్తున్న రమణ అప్పారావు ఆకస్మా త్తుగా మృతిచెందడం పట్ల పలువురు బెల్లం వ్యాపారస్తులు దిగ్భ్రాంతి చెందారు.

దీంతో శనివారం బెల్లం మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. నూకాంబిక నగరంవలో నివాసం ఉంటున్న, ఆయన ఇంటికి వచ్చి, పలువురు ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్మన్ల కొణతాల జగన్, మళ్ల సాంబ శివరావులు, బెల్లం వ్యాపారస్తులు నివాళులు అర్పించారు. ఆయనకు భార్య నలుగురు కుమారులు ఉన్నారు.

పట్టణంలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా, మంచి క్రికెట్ ప్లేయర్‌గా, యోగా గురువులుగా, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఆయన మృతిపట్ల బంధువులు, స్నేహితులు ప్రగాఢ సంతాపాన్నివ్యక్తం చేసారు.

# ముఖ్యమంత్రిది ద్వంద వైఖరి

- వైయస్సార్ ఉత్తరాంధ్ర కన్వీనర్- కోలగట్ల వీరబద్రస్వామి



విజయనగరం: అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఇంతకాలం తాను ప్రత్యేక హెూదా అడిగానని చెప్పిన ముఖ్యమంత్రి హైడ్రామాని సాక్షాత్తు ప్రధాని 'తనని చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెూదా అడగలేదని, ప్రత్యేక ప్యాకేజీ అడిగారని' నిన్న పార్లమెంటులో చెప్పారు. ఇకప్రజలకు ఏం జవాబు చెబుతారో అని వైయస్సార్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోటగట్ల వీరబద్రస్వామి ప్రశ్నించారు. శుక్రవారం సభలో ప్రధాని మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కన్నా ప్యాకేజీతో చాలా లాభాలున్నాయని ముఖ్యమంత్రి హెూదాఇ తిరస్కరించారని చెప్పడంతో సి.ఎం.హైడ్రామా ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు.

ఇప్పుడు ప్రత్యేక హెూదా అని అడుగుతున్నారు. ఈ తప్పును క్షమించమని తిరుపతిలో వెంకన్నను మొక్కండి లేదా ప్రజలకు జవాబు చెప్పండి. అని నిలదీశారు. 24వ తేదీన వైయస్సార్ పార్టీ చేపడుతున్న ప్రత్యేక హెూదాపోరాటంలో దేశం నేతలు, మీరు పాల్గొనండని పిలుపునిచ్చారు. తాను ప్రత్యే హెూదానే అడిగానని నిరూపించు కోకలేకపోతే ముఎయమంత్రి పదవిని వదలాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా దేశం పార్టీ ఎం.పిలు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. 24వ తేదీన జరిగే నిరసన కార్యక్రమంలో అన్ని ముఖ్యమైన పార్టీలు పాల్గొంటున్నాయని, వైయస్సార్‌పార్టీ శ్రేణులు అన్ని నియోజక వర్గాల్లో కార్యకర్తలతో సమాయత్తం కావాలనిపిలుపు నిచ్చారు. సాక్షాత్తు రాంనాథ్ సింగ్ ఇప్పటికీ తెలుగుదేశం, బిజెపి. కలిసే ఉన్నాయని స్పష్టం చేశారు. కనీసం ఆ విషయాన్ని కూడా దేశం ఎం.పి.లు ఖండించలేదని గుర్తుచేశారు. 2014 నుంచి మా పార్టీ నేత ప్రత్యేక హెూదా కోసం నిరవతరం పోరాడుతున్నారని ఒకే మాటపై ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చేసిన అన్యాయం, ద్రోహ బట్టబయలు అయిందని ఇప్పటికైనా నేతలు త్రపత్యేక హెూదా ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.

# కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు ఆరోపించారు. ఢిల్లీని మించిన రాజధాని నిర్మించుకోవచ్చునని నమ్మ బలికి, ఆ తరువాత పట్టించుకోల దన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలో వెంకన్నసాక్షిగా ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరచిపోయారని విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. ఓపిక నశించి కేంద్ర ప్రభుత్వం నుండి తప్పుకున్నామన్నారు. రాష్ట్ర విభజనతో నష్టపోయామని, ఆదుకోమని అడిగితే తిరిగి ఎదురుదాడి చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా తెలుగుదేశం పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. చంద్రబాబుపై పవన్ అనవసర విమర్శలు చేస్తూ రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతున్నారన్నారు. పవన్ తన చేష్టలతో స్థాయిని దిగజార్చుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు భాజాపాతో పొత్తుపెట్టుకున్నా, నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రయోజనాలకోసం కేంద్రంతో పోరాటం చేస్తున్నామన్నారు. అలాగే సంతకాల వంతెన గురించి కనీస అవగాహన లేకుండా స్థానిక ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. వంతెనకు సంబంధించిన అనుబంధ రహదారుల నిర్మాణం పూర్తవకుండా ఎలా ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ప్రశ్నించారు. నిర్మాణంలో ఉన్న సమయంలో వంతెనపై రాకపోకలకు అనుమతిస్తే జరిగే ప్రమాదాలకు స్వామి బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. పాత వంతెన నుండి కొత్తవంతెనకు అప్రొచ్ రోడ్డు నిర్మాణానికి 85లక్షలతో ఈనెల10వ తేదీన టెండర్లు పిలవడం జరిగిందన్నారు. త్వరలోనే అప్రొచ్ రోడ్డుతో పాటు అండర్ బ్రిడ్జీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ వైకాపా ప్రజాప్రతినిధులు పార్లమెంట్‌కు, అసెంబ్లీకి వెళ్లకుండా రోడ్లపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజీనామాలతో పలాయనవాదం బయటపడిందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి ఎస్.ఎన్.ఎం.రాజు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు తోలాపి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాలిన్ పరీక్షలకు రాయగడ చేపలు

రాయగడ : గుండెకు మేలుచేసే చేపల్లో క్యాన్సర్ కారక రసాయనాలను చల్లుతున్నారన్న ఆరోపణలతో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయగడలోని పలు చేపల దుకాణాలపై అధికారులు దాడులు జరిపారు. దీనికి సంబంధించి జిల్లా మత్స్య శాఖ అధికారి హేమంత్‌కుమార్‌దాస్ మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి దిగుమతి అవుతున్న చేపల్లో క్యాన్సర్ కారక ఫార్మాలిన్ రసాయనాలున్నాయన్న ఆరోపణల్లో వాస్తవాలు నిగ్గు తేల్చేందుకు వాటిని పరీక్షిం చమని ఆదేశించిన ప్రభుత్వ సూచనల మేరకు ఈ దాడులు జరిపామన్నారు. దీనిలో భాగంగా మత్స్య విభాగ అధికారులతో కూడిన ప్రత్యేక బ ృందం పలు దుకాణాల నుంచి వివిధ రకాల చేపలను సేకరించారని, వాటిని ఫార్మాలిన్ పరీక్షల కోసం భువనేశ్వర్‌కు తరలించినట్లు దాస్ చెప్పారు.

పరీక్ష నివేదిక అనంతరం తదుపరి చర్యలను వెల్లడిస్తా మన్నారు. తనిఖీలు చేపట్టిన బృందంలో దాస్‌తో పాటు వర్షారాణిపాఢి, ఆనంద్‌కుమార్ బెనియా అనే మరో ఇద్దరు అధికారులు ఉన్నారు.

# జూలై 25న తలపెట్టిన "మన్యం బంద్"ను జయప్రదం చేయండి

- పార్లమెంట్‌లో నేటికీ గిరిజన యూనివర్సిటీ బిల్లు పెట్టకపోవడం అన్యాయం
- బాక్సైట్ ప్రభావిత గ్రామాలకు అటవీ హక్కుపత్రాలు ఇవ్వాలి
- గిరిజన ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలి




విశాఖపట్నం: విభజన చట్టంలో పేర్కొన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని వెంటనే ప్రారంభించడానికి జూలై 18 నుండి నిర్వహిస్తున్న పార్లమెంట్ సమావేశాల్లో సవరణ బిల్లు పెట్టకపోవడం, బాక్సైట్ ప్రభావిత గ్రామాలకు అటవీహక్కు పత్రాలు ఇవ్వాలని, గిరిజన ప్రత్యేక నోటిపికేషన్ జారీ చేయాలని కోరుతూ జూలై 25న నిర్వహించే "మన్యంబంద్" ను జయప్రదం చేయాలని గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, ఏజెన్సీ యువజన సంఘం రాష్ట్ర కమిటీలు గిరిజనులకు పిలుపునిచ్చాయి.

కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించకుండా ఆదివాసీల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత ప్రదర్శిస్తున్నాయన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు 12 కేంద్ర విద్యా సంస్థలను విభజన చట్టంలో పేర్కొన్నారని, గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారింభించకుండా మిగిలిన విద్యా సంస్థలను అద్దె భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు ఉన్నవిద్య పొందే హక్కును గిరిజనులకు దూరం చేస్తున్నారు. ఈ సంవత్సరం నుండి గిరిజన విశ్వ విద్యాలయం తరగతులను నిర్వహిస్తామని గత సంవత్సరం కేంద్ర కేబినేట్‌లో నిర్ణయం జరిగినట్లు ప్రభుత్వం ప్రకటించినా ఆచరణలో అమలు చేయకుండా తమ నిర్ణయాలకు విశ్వసనీయత కొరవడింది. ఈ నెల 18 నుండి ప్రభుత్వం నిర్వహించే వర్షకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర గిరిజన విద్యాలయం సవరణ బిల్లును పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న అటవీ భూములకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంల్లోకి వచ్చినప్పటి నుండి నేటికి ఏ ఒక్కరికి కూడా హక్కు పత్రాలు జారీ చేయకపోవడం దుర్మార్గమన్నారు 109 వ గిరిజన సలహా మండలి సమావేశం జూలై 20న విజయవాడలో నిర్వహించిన బాక్సైట్ ప్రభావిత గ్రామాల గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని సిఫార్సు చేయకపోవడం అన్యాయమని తెలిపారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములను బలవంతంగా అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి కంద కాలువలు (ట్రెంచి) తీస్తున్నారని అడవీ లోపల గిరిజనులను పంపకుండా నిరోధించేందుకు కుట్ర చేస్తున్నారు.

నిరుద్యోగులతో చెలాగాటమాడుతున్న ప్రభుత్వం కనీసం గిరిజన ప్రత్యేక డిఎస్సీ కూడా తెలుగుదేశం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నోటిఫికేషన్ జారీ చేయకుండా గిరిజన ప్రాంత విద్యా వ్యవస్థను అస్థవ్యస్తంగా మారింది.

వైద్యా సదుపాయలు పొందలేక గిరిజనులు నిరక్షరాస్యలుగా మారుతున్నారు. గిరిజన విద్యా పట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా జూలై 23, 24న గిరిజన ప్రాంత విద్యా సంస్థలు బంద్ నిర్వహిస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందికపోతే జూలై 25న "మన్యం బంద్" చేపడతామని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేయడానికి విద్యార్థి, ఉద్యోగ, గిరిజన సంఘాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# స్కూల్ పిల్లలకు బూట్లు పంపిణి



భీమునిపట్నం : భీమిలి మండలం కాపులుప్పాడ ఎం.పి.వూ.పి స్కూల్ లో గీతం బి.టేక్ స్టూడెంట్స్ వి.కెన్ ఆర్గనైజేషన్ వారి సహకారం తో ఒకటి నుండి ఏడవతరగతి కి చెందిన సుమారు వందమంది పిల్లలకు వంద జతల బూట్లు పంపిణి చేశారు,అలాగే అందరికి క్విజ్ కాంపిటేషన్ పెట్టారు.అంధు లో గెలిచినవారికి గిఫ్ట్స్ అంద జేసారు. ఈ కార్యక్రమం లో గీతం లెక్చర్లు సతీష్,సూరిబాబు, వి.కెన్ ఆర్గనైజేషన్ సభ్యులు శశిదర్,పాటశాల ప్రధాన ఉపాద్యాలు డి.శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు పరదేశి,కోటి,అప్పల రామ్,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్డీఐ ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాలు




ఆరిలోవః నైపుణ్యంతో సంపూర్ణ స్వచ్ఛత పేరిట కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి పిలుపు మేరకు ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ వారు శనివారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు హిందుస్తాన్ పెట్రోలియం క్షేత్రీయ కార్యాలయంలో చేపట్టిన స్వచ్ఛంద శిబిరంలో, సంస్థ విద్యార్ధులు రక్తదానం చేశారు. డాక్టర్ లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొని యువత చేపడుతున్న స్వచ్ఛతా కార్యక్రమాలను అభినందించారు. అధ్యాపకులు విద్యార్ధులతో కలసి దీనదయాళపురం నుండి చిన గదిలి వరకు పాద యాత్ర నిర్వహించి గ్రామప్రజలకు అవగాహన కల్పించి టీ షర్టులు, టోపీలు పంచిపెట్టి ప్రతిజ్ఞ చేయించారు. 300 వందల మంది శిక్షణార్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిభిరం




విశాఖపట్నం :రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం తేది: 21-07-2018న 49వ వార్డులో మల్కాపురంలోని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. మల్కాపురంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం 200 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 180 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 250 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు మజ్జి సోమేష్, చింతలపూడి సత్యానారాయణ,కాకి పోలిరెడ్డి, సింగపల్లి శ్రీనివాస్, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, లేళ్ళ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 24 నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి

## ప్రజాస్వామ్య పరిరక్షణ నెలకొల్పాలి

## సీపీఎం జిల్లా శాఖ పిలుపు

విశాఖపట్నంః త్రిపుర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో జరుగుతున్న ప్రజాస్వామ్య ఖూనినీ నిరసిస్తూ ఈనెల 24న అఖిల భారత వామపక్ష పార్టీల పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ పిలుపునిస్తుంది.

పశ్చిమబెంగాల్‌లో తృణముల్ కాంగ్రెస్, త్రిపురలో బిజెపి అధికారం చేపట్టిన నుండి మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నాయి. త్రిపురలో ఏర్పాటువాద సంస్థ ఐపిఎఫ్‌టితో జతకట్టిన బిజెపి ప్రభుత్వం వామపక్షాలను, ప్రజాసంఘాలను లక్ష్యంగా చేసుకొని ప్రణాళికా ప్రకారం దాడులు జరుపుతున్నది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన దగ్గర నుండి ఇప్పటి వరకు నలుగురు కార్యకర్తలు హత్యకు గురయ్యారు. 100 మంది మహిళలతో సహా 1000 మంది కార్యకర్తలు గాయాలపాలయ్యారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను బెదిరించి రాజీనామాలు చేయిస్తున్నారు. పోలీసు స్టేషన్లకు వెళ్ళి ఫిర్యాదు చేస్తున్నవారిపై కూడా దాడులకు తెగబడుతున్నారు.

బెంగాల్‌లో 2016 అసెంబ్లీ ఎన్నికల తరువాత వామపక్ష కార్యకర్తలపై తృణముల్ కాంగ్రెస్ దాడులు విఫరీతంగా పెరిగాయి. 2016 జూన్ తరువాత 31 మంది వామపక్ష కార్యకర్తలను తృణముల్ గూండాల చేతిల్లో బలైయ్యారు. పంచాయితీ ఎన్నికల్లో భయానకరమైన వాతావరణాన్ని సృష్టించి వామపక్ష, ప్రతిపక్షాలకు చెందిన వారిని నామినేషన్‌లు కూడా వేయనీకుండా దాడులు చేశారు. పోలింగ్ కేంద్రాలను ఆక్రమించి రిగ్గింగ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను కూడా ఆక్రమించుకున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య ఖూనీ, హింసా రాజకీయాలకు వ్యతిరేకంగా ఈ నెల 24న దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా మన జిల్లాలో కూడా అన్ని మండలాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తుంది.

# ఉన్నత వ్యక్తిత్వంతో విద్యార్ధులు ఎదగాలి

## డిసిపి డాక్టర్ ఫకీరప్ప



విశాఖపట్నం : విద్యాలయాలలో విద్యార్థుల మద్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని, జూనియర్ విద్యార్థులకు సినియర్లు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని విశాఖ జోన్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె.ఫకీరప్ప విద్యార్థులకు సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం శనివారం నిర్వహించిన ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా సదస్సుకు ఆయన హజరయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యాసంస్థలలో ఎప్పుడూ వైజ్ఞానిక వాతావరణం తొణకిసలాడాలని, ర్యాగింగ్ వంటి చర్యల ద్వారా మానవతా విలువలను మరచి పోకూడదన్నారు.కొత్త విద్యార్థులలో బెరకుదనాన్ని పోగొట్టడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం ఉన్నాయన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు మాట్లాడుతూ గీతం ర్యాగింగ్ లేని ప్రాంగణంగా మారడం వెనక విద్యార్థుల సహకారం ఎంతో ఉందన్నారు.గీతం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో గీతం విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సంయుక్త డైరక్టర్ డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఏయూసిఈలో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**రూ 15 లక్షలతో ఏర్పాటు చేసిన 1983-87 బ్యాచ్ పూర్వవిద్యార్థులు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శనివారం ఉదయం ప్రారంభించారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం వీసీ నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రమైన త్రాగు నీటిని అందించాలనే ఉద్దేశంతో పూర్వవిద్యార్థులు దీనిని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. వర్సిటీ పూర్వవిద్యార్థులు విభిన్న రూపాలలో వర్సిటీకి తమ సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తున్నారన్నారు. 1983-87 బ్యాచ్ పూర్వవిద్యార్థులను ఆయన అభినందించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది ముందుకు వచ్చి వర్సిటీకి ఉపయుక్త కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందన్నారు.

# పొరుగు దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి

**రష్యాకు భారత పూర్వ దౌత్యవేత్త పి.ఎస్ రాఘవన్**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : తన పొరుగు దేశాలలో భారత్ సత్సంబంధాలను కలిగి ఉండాలని, ఈ దిశగా పనిచేస్తోందని రష్యాకు భారత పూర్వ దౌత్యవేత్తే పి.ఎస్ రాఘవన్ అన్నారు. శనివారం ఉదయం అనంత సెంటర్, అంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఫారిన్ పాలసీ లెక్చర్ సీరీస్‌లో భాగంగా 'డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ ఇన్ ఇండియాస్ ఫారిన్ పాలసీ' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ తన విదేశీ విధానాలలో భాగంగా 2012లో భాగస్వామ్య అభివృద్ధి పరిపాలనను(డిపిఏ) అవలంభించిందన్నారు. భారత దౌత్య వ్యవహారాల విభాగానికి చెందిన బహుముఖ శాఖగా డిపిఏ పనిచేస్తోందన్నారు. పొరుగు దేశాలకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమన్నారు. భూటాన్‌లో హైడ్రో ఎలక్రిక్ ప్రాజెక్టులను భారత్ నిర్మించి, నిర్వహిస్తోందన్నారు. నేపాల్‌లో లింక్ రోడ్లు నిర్మాణం, ఆఫ్గన్‌లో అత్యంత క్లిష్టమైన 218 కిలోమీటర్ల లింక్ రోడ్డు నిర్మాణం, సల్మాడామ్ నిర్మాణం, ఆఫ్గనిస్తాన్ పార్లమెంట్ నిర్మాణం భార్ జరిపిందన్నారు. వీటితోపాటు పవర్ సబ్ స్టేషన్స్, టెలీ మెడిసిన్, కాబూల్‌లో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిదన్నారు. శ్రీలంకలో నిరాశ్రయులు ఇళ్ల నిర్మానం ప్రాజెక్టును భారత్ నిర్వహించిందన్నారు. నేరుగా లబ్దిదారుల అకౌంటుకు నిధులు అందించడంతో అవినీతికి ఆస్కారం లేకుండా నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. పలు ప్రాంతాలలో జరుగుతున్న పోర్టులు, రహదారుల అభివృద్ధిని వివరించారు.మయమ్మార్ దేశంలో రహదారుల నిర్మాణం, మంత్రులు, సంబంధిత శాఖల సిబ్బందికి భారత్‌లో అవసరమై శిక్షణ అందించడం జరుగుతోందన్నారు.

చైనా సైతం తన పొరుగు దేశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. వారు భారీ ప్రాచుర్యం పొందే విధంగా వీటిని నిర్వహిస్తున్నారన్నారు. నిర్మాణం పూర్తిగా చైనాప్రభుత్వం చేపడుతోందన్నారు. సదరు అభివృద్ది కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఆయా దేశాలపై పలు ఆంక్షలు, నిబంధనలు పెట్టడం జరుగుతుందన్నారు. దీనికి భిన్నంగా భారత్ పనిచేస్తోందన్నారు. మిత్ర దేశాలలో జరిపే అభివృద్ధి కార్యక్రమాలలో ఎటువంటి ఆంక్షలు విధించకుండా, స్థానికంగా ఉండే వారితో పనులు చేయించడం జరుగుతోందన్నారు. ప్రజలకు ఉపయుక్తమైన, సమాజ హిత కార్యక్రమాలకు భారత్ అధిక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు.

ఏయూ పూర్వ రెక్టార్ ఆచార్య ఏ.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ భారత దౌత్య విధానం నూతన విధానాలతో దూసుకువెళుతోందన్నారు. అభివృద్ధి భాగస్వామ్యంలో యువత ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. భారత్ నేడు ఆచరణలో చూపుతూ తన దౌత్య బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందన్నారు. దేశాల మధ్య శాస్వత శత్రుత్వం ఉండరాదని, శాస్వత మిత్రత్వం ఉండాలని ఆకాంక్షించారు.

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు మాట్లాడుతూ భారత్ ప్రపంచ దేశాలతో తన దౌత్య సంబంధాలను మరింత మెరుగు పరుచుకుంటూ సాగుతోందన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సందేహాలకు పి.ఎస్ రాఘవన్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి సంధాన కర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆచార్య సాంబశివ రావు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రాఘవన్‌ను వర్సిటీ తరపును సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

# రక్షణ గోడ, సేఫే జోన్ జెట్టి నిర్మించాలని వినతిపత్రం



భీమునిపట్నం : భీమిలి లో హుదూద్ తుఫాన్ సమయం లో బీచ్ కోత కి గురిఅవడం వల్ల, బీచ్ ముందుకు వస్తోందని, ముందుకి రాకుండా వుండేందుకు పోలమాంబ గుడి దగ్గర నుంచి తోట వీధి వరకూ రక్షణ గోడ నిర్మించాలని అలాగే మత్స్యకారులకు పది కోట్ల తో సేఫే జోన్ జెట్టి నిర్మించాలని మత్స్యకారుల నాయుకుడు గంటా.నూకరాజు ఈ రోజు గంటా క్యాంపు కార్యాలయం లో మంత్రి గంటా శ్రీనివాసరావు కి వినతిపత్రం అందజేసారు.

# నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

## మాట నిలబెట్టుకున్న సీతారం




అనకాపల్లి : ఎస్ఆర్‌బి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పేదలకు, బియ్యం, పప్పులు, చింతపండు, పంపిణీ జరిగింది. ఎస్ఆర్‌బి సంస్థ వ్యవస్థాపకులు జనసేన నాయకులు కొణతాల సీతారం ఈనెల 15వ తేదీన కొత్తూరు నర్సింగరావు పేటలో జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆ గ్రామాల్లో పర్యటించి, సీతారామ్ ప్రజల కష్టాలను తెలిసుకున్నారు. నిరుపేదలకు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా శనివారం కొత్తూరు నర్సింగరావుపేట రామాలయంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా జనసేన నేత మాట్లాడుతూ పార్టీ సేవా కార్యక్రమాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిందన్నారు.

అందులో భాగంగానే అనారోగ్యంతో బాధపడుతున్న జంపా లక్ష్మి చికిత్సకు 17 వేల నగదు అందజేయడం జరిగిందన్నారు. ముందు ముందు ఏ సమస్యలు ఉన్నా, తనకు తెలియజేయాలని ఆ సమస్యలపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి జానకిరామ్, లక్ష్మణ్, చక్రవర్తి, ఈశ్వర్, సురభీ హరీష్, వాకాడ మదన్, గల్లా వినోద్, శివ, వేలం గోవింద్, ఎం. శ్రీను, బుజ్జి, శ్యామ్, గొన్నారాజు, మహేష్, చందక మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

# రగులుకున్న కుంపటి

ఇజ్రాయెల్‌ను యూదు ప్రజల జాతి-రాజ్యంగా ప్రకటిస్తూ ఆ దేశ పార్లమెంట్ చట్టం చేయడం పశ్చిమాసియా సంక్షోభాన్ని మరింత సంక్లిష్టంగా మార్చే ప్రమాదం ఉన్నది. పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం హిబ్రూ మాత్రమే అధికార భాషగా గుర్తింపు పొందింది. అరబిక్ భాష అధికార హోదాను కోల్పోయింది. జెరూసలెం నగరంలో కొంత భాగం ఇజ్రాయెల్‌కు, మరికొంత భాగం పాలస్తీనాకు రాజధానిగా ఉండాలనే ప్రతిపాదన ఉన్నది. అయితే ఈ నగరం పూర్తిగా ఇజ్రాయెల్ రాజధానియని ఈ చట్టం స్పష్టంచేసింది. యూదుల నివాసాలను వృద్ధి చేయడం జాతీయ విలువగా ఈ కొత్త చట్టం పేర్కొంటున్నది. దీనివల్ల ఆక్రమిత ప్రాంతాలలో యూదులను తరలించి నివాసాలు ఏర్పాటు చేయడం సాగుతుంది. ఆక్రమిత ప్రాంతాలలోని అరబ్బులు హైకోర్టును ఆశ్రయించడానికి వీలు లేదు. తమపై దాడులు చేసినందుకు ఇజ్రాయెల్ దేశంపై, సైనికులపై కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉండదు. ఇప్పటికే విద్య, వైద్యం, నివాసాలు మొదలైన అన్నిరంగాల్లో అరబ్బుల పట్ల వివక్ష సాగుతున్నది. ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆక్రమిత ప్రాంతాలలోని పాలస్తీనా ప్రజలనే దారుణంగా అణిచివేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదులను తరలించి ఆక్రమిత ప్రాంతాల్లో వారికి నివాసాలను ఏర్పాటు చేస్తున్నది. అటువంటిది ఇజ్రాయెల్ దేశంలో వారి స్థితిగతులు ఎంత దారుణంగా ఉంటాయో ఊహించుకోవ చ్చు. ఇక ఇప్పుడు దేశాన్ని యూదు రాజ్యంగా ప్రకటించుకున్న తర్వాత అరబ్బులు చట్టబద్ధం గా రెండవ తరగతి పౌరులుగా మారిపోయారు. పాలస్తీనా సమస్య రగులుతున్నంత కాలం పశ్చిమాసియాలో శాంతి నెలకొనడం అసాధ్యం. అందువల్ల క్షేత్రస్థాయి పరిస్థితులను గుర్తించి, అన్నివర్గాలకు సమంజసంగా ఉండే మౌలిక పరిష్కారం సాధించడం అవసరం. ఇజ్రాయెల్‌లో స్థిరపడిన యూదులను వెళ్ళగొట్టడం ఆచరణలో సాధ్యం కాదు. అట్లాగని పాలస్తీనా ప్రజలను వారి మాతృ భూమిని వదులు కొమ్మని చెప్పడం భావ్యం కాదు. వారు అందుకు ఏమాత్రం సమ్మతించరు. అందుకనే రెండు రాజ్యాల పరిష్కారం అనే ప్రతిపాదన ఇటీవలికాలంలో బలపడ్డది. ఇజ్రాయెల్ ఉనికిని పాలస్తీనా వారు ఆమోదించాలె. గజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాలను కలుపుకొని పాలస్తీనా రాజ్యం ఏర్పాటుచేయాలె. రెండు రాజ్యాలు వైషమ్యాలు మరిచి శాంతియుత సహజీవనం చేయాలె. పరస్పరం సహకరించుకోవాలె. ఇది వాస్తవిక పరిస్థితులకు అనుగుణమైన ఆదర్శప్రాయమైన ప్రతిపాదన. తమ ఉనికిని అరబ్బులు ఆమోదించరనే భయాందోళనలు అతివాద యూదులకు ఉన్నాయి. తాము మాతృభూమిని కోల్పోవలసి వస్తున్నదనే చేదు వాస్తవాన్ని పాలస్తీనీయులు జీర్ణించుకోవడం కష్టం. అయినప్పటికీ శాంతిని కోరుకుంటున్న యూదులు, పాలస్తీనీయులు ఇదే ఉత్తమ పరిష్కారమని భావిస్తున్నట్టు అధ్యయనాలలో వెల్లడైంది. ఈ ప్రతిపాదనకు మద్దతు పెరుగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ దుందుడుకుగా వ్యవహరిస్తున్నది. ఇప్పుడు వివాదాస్పదమైన జెరూసలెం అంతటినీ రాజధానిగా ప్రకటించుకోవడం, యూదు వలసలను విధానంగా ప్రకటించుకోవడం వల్ల రెండు రాజ్యాల పరిష్కారంపై చర్చలకు ఆస్కారం లేకుండాపోయింది. జాతి మతాలకు అతీతంగా పౌరులు అందరికి సమాన హక్కులు ఉండే ఆధునిక రాజ్యాలు అవతరించిన కాలమిది. ఇందుకు భిన్నంగా జాతి రాజ్యంగా ప్రకటించుకొని మైనార్టీలను రెండవ తరగతి పౌరులుగా చూడటం సమంజసం కాదు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో సాగిన మారణకాండ మూలంగా యూదులపై సానుభూతి ఏర్పడ్డది. అయితే దీనిని ఆసరాగా చేసుకొని పశ్చిమాసియా ప్రాంతంలో యూదు రాజ్యాన్ని సృష్టించి రావణకాష్టంగా మార్చాలనే కుట్రకు పునాది పడ్డది. పాలస్తీనాలోకి యూదులను పథకం ప్రకారం తరలించే కార్యక్రమాన్ని మొదట బ్రిటన్, ఆ తర్వాత అమెరికా ప్రోత్సహించిన తర్వాత అరబ్బుల జనాభా తగ్గిపోయింది. ప్రపంచ పటంలో పాలస్తీనా స్థానంలో ఇజ్రాయెల్ ఏర్పడ్డది. ఇక అప్పటినుంచి పాలస్తీనా కుంపటి రగులుతూనే ఉన్నది. సౌదీ అరేబియా మొదలుకొని పలు అరబ్బు దేశాలలో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వాలే ఉన్నాయి. గజాలో కూడా పాలస్తీనా ఉద్యమకారులు మితవాదులే. వెస్ట్‌బ్యాంక్‌లోని ప్రజలను కూడా పరిష్కారం దిశగా ఒప్పించడం కష్టమేమీ కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియా విధానం పాత సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సంక్షోభాలను సృష్టించేదిగా ఉన్నది. సౌదీ అరేబియాలో రాజకీయ కల్లోలం చెలరేగుతున్నది. సౌదీ కూటమికి, ఖతర్‌కు మధ్య వైషమ్యాలు పెరిగిపోయాయి. లెబనాన్‌లో ఉద్రిక్తతలను అమెరికా ఎగదోస్తున్నది. యెమెన్‌లో ఘర్షణలు పెరిగిపోయాయి. ఆసియా- పసిఫిక్ ఒప్పందాన్ని, ప్యారిస్ ఒడంబడికను, నాటో కూటమిని, అంతర్జాతీయ న్యాయసూత్రాలను దేనినీ ట్రంప్ ఖాతరు చేయడం లేదు.

# ఆటోకార్మికులపై అక్రమ కేసులు తగదు

## డిఎస్పీకి వినతి



అనకాపల్లి : ఆటో కార్మికులపై అక్రమ కేసులు బనాయించడం తగదని ఆటో, మోటారు రిక్షా కార్మికుల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం అనకాపల్లి డిఎస్పీకి వినతిపత్రం సంఘం ప్రతినిధులు అందజేసారు. స్వయం ఉపాధిగా ఆటోలు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయినా, ఆదాయాన్ని కొల్లగొట్టే విదంగా ప్రభుత్వం ఖజానాను నింపుకుంటుందని ప్రభుత్వ తీరును విమర్శించారు.

ఆదాయాలు తగ్గిపోయి మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఆర్టీవో, ఆర్టీసి కేసులు ఎక్కువైపోయాయన్నారు.

మీరు కార్మికుల పట్ల దయవుంచి, ఆటోకార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో దాకారపు శ్రీనివాసరావు, వై. మురళీ, తదితరులుపాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా ఇవ్వనందుకు నిరసనగా కాగడాల ర్యాలీ



కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : పార్లమెంట్‌లో మనకు రావల్సిన నిధులు, రాయితీలు ఇస్తారని ఎంపిల పోరాడిన కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ మనకు అన్యాయం చేస్తు ఇవ్వకుండా అడ్డుకుంటునందుకు నిం సనగా శుక్రవారం రాత్రి రాజేంద్రపాలెంలో అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో నిరసన, కాగడాల ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంట్‌లోనైనా హామీలు నెరవేరుస్తారని ఆశ పడ్డామని కానీ హామీలు ఇవ్వకపోవడం అన్యాయమని ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ అన్నారు. కాగడాల వెలుతురులో నినాదాలు చేశారు. బిజెపి డౌన్‌డౌన్ అంటూ నినాదించారు. అనంతరం ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశ్యంతో ఎంపిపితో పాటు సిపిఐ నేత జి.చిన్నారావు, సిపిఎం నాయకులు ఎస్.సూరిబాబు, టిడిపి నేత వై.వరహాలబాబు ప్రసంగించారు. విభజన చట్టంలోని హామీలు ఇవ్వకపోవడం బిజెపి పార్టీ నరేంద్రమోదీ చేస్తున్న అన్యాయమన్నారు. విశాఖ ఎంపి కె.హరిబాబు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# స్టార్స్ పౌండేషన్ ఆర్థిక సాయం



కృష్ణవేణికి సాయం అందిస్తున్న వుడా రాము, వి.ప్రభాకర్, టి.రామరాజు

నర్సీపట్నం : వరల్డ్ చెస్ బాక్సింగ్‌కు ఎంపికైన నర్సీపట్నం బాలిక కె.కృష్ణవేణికు పెదబడ్డేపల్లి ఆర్‌సిఎం 1987 బ్యాచ్ స్టార్స్ పౌండేషన్ సభ్యులు పి.సూర్యచంద్ర, ఎస్.గంగాధర్, మల్లేశ్వరరావు, వుడా రాము, వి.ప్రభాకర్, డి.కామేష్, టి.రామ రాజు, వి.నాగిరెడ్డిలు రూ.20వేల నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణవేణి వరల్డ్ చెస్ బాక్సింగ్‌కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆమె మరింత ఎత్తుకు ఎదిగాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. స్టార్ పౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో కృష్ణవేణి తండ్రి శ్రీను పాల్గొన్నారు.

# కల్వర్టు కొట్టుకుపోవడంతో 10 గ్రామాలకు సంబంధాలు కట్

కొయ్యూరు : మండలంలోని మారుమూల పంచాయతీ పలకజీడి నుండి ఈదులబంద వెళ్లే దారిలో నిర్మిస్తున్న కల్వర్టు కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో సుమారు 10 గ్రామాలకు పూర్తిగా సంబంధాలు తెగి పోయాయి. పలకజీడి నుండి ఈదులబంద వెళ్లాల్సిన రహదారిలో సంగంవలస, నక్కలమెట్ట, రేవులకోట, తోటచిలుక, బెల్లపాలెం పరిసర గ్రామాలకు దారి లేకుండా పోయింది.ప్రమాదంగా కాలువ ప్రవహిస్తుం డటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు రేషన్ సరుకులు, ఆసుపత్రికి వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. నిర్మిస్తున్న బ్రిడ్జి కొట్టుకు పోవడంతో మళ్లీ ఎప్పుడు పూర్తవుతుందోనని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.



ప్రవహిస్తున్న కాలువ

# నేడు పెన్షనర్స్ సమావేశం

నర్సీపట్నం : నర్సీట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సంఘం సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు వి.గజ్జలమ్మ, కార్యదర్శి సత్య నారా యణరాజు తెలిపారు.

సంఘం నివేదిక పింఛన్ దారుల సమస్యల గురించి చర్చించడం జరుగుతుంద న్నారు. ముఖ్య అతిధులుగా సంఘం జిల్లా శాఖ అధ్య క్షులు బిడి.ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.సత్య నారా యణ, జిల్లా సంఘం ప్రముఖులు పాల్గొంటారన్నారు. కావున పింఛన్‌దారుల సంఘం సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కవి సమయం

### తపన..! తాపత్రయమా..!

తపన మెందుకో..! యీ  
తనువా..! తనువా!  
తపనలేనిదే సృష్టికి  
తేజస్సే లేదందువా! మనసా!  
సంసారంలో తడిలేదని  
సన్యాసిగా మారెందుకేనా!  
తనువా.. తనువా..  
బంగ్రి - బంగ్రి  
భవంత్రీలు కడతావు  
గట్లులల్లా జరిపి - జరిపి  
భూములలా ఆక్రమిస్తావు  
సంసారానికి ఒప్పగిస్తావు  
నీలో చావతగ్గేకా!  
నిన్ను బైటకుగెంటి  
బిడ్డి పెట్టుకోమంటారు  
చాతకాకపోతే - అనాధాశ్రమంలో  
చేరిపోమనేందుకేనా తపన  
చంద్రమండలంలో సరిహద్దులు కొలుస్తావు  
పాతాళంలో ఏగని ఉందో!  
పరిశోధనలు చేస్తావు  
నక్షత్రాల వలయాన్ని చేజిక్కించుకుని  
వెలుగును ప్రసాదిస్తావు మనసా!  
చీకటి అయ్యేందుకేనా!  
తనువా..! తనువా..! తపన

రచయిత  
యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : దశమి సా.5.29; విశాఖ మ.2.16; రా.వ.6.28ల 8.09.

ఆదివారం 22-07-2018

**మేషం** : అసాధ్యమనుకున్న పనుసు తేలికగా పూర్తి చేస్తారు. రాజకీయ నాయకులు తరచు సభాసమావేశాల్లో పాల్గొంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సాహం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది. ఖర్చులు అధికమవుతాయి. **వృషభం** :ఆర్థిక, కుటుంబ పరిస్థితులు ఆశాజనకంగా ఉంటాయి. ముఖ్యమైన వ్యవహారాలు మీరే సమీక్షించుకోవడం మంచిది. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. వీలైనంత వరకు బయట ఆహారం తీసుకోవడం చేయకండి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్షగా ఉంటుంది. దూరప్రయాణాలు తప్పవు. **మిథునం** : వృత్తి వ్యాపారాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తారు. ఆత్మీయులు, సన్నిహితులలో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో అప్రమత్తత అవసరం. ప్రతి పని చేతిదాకా వచ్చి వెనక్కిపోవడం వల్ల ఆందోళన పెరుగుతుంది. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. **కర్కాటకం** : ఆర్థిక విషయాల్లో మీ లెక్కలు తారుమారు కాగలవు. స్త్రీలకు ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. రాబడికి మించిన ఖర్చులుంటాయి. చేతిలో ధనం నిలబడటం కష్టమే. సోదరీ, సోదరులతో ఏకీభావం కుదరగలదు. భాగస్వామిక సమావేశాల్లో కొత్త అంశాలు చర్చకు వస్తాయి. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం. **సింహం** : బృంద కార్య క్రమాల్లో పాల్గొంటారు. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారులను ఆకట్టు కుంటారు. మీ శ్రీమతి ఆరోగ్యంలో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్ రంగాల్లో వారికి చికాకు తప్పదు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. **కన్య** :ఉద్యోగస్తులు పై అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. బ్యాంకింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త పడండి. నూతన పెట్టుబడుల విషయంలో జాగ్రత్త తప్పదు. గృహంలో ఒక శుభకార్యం సానుకూలమవుతుంది. ట్రాన్స్‌పోర్ట్, ట్రావెలింగ్ రంగాల వారికి చికాకులు తప్పవు. **తుల** : ఉమ్మడి వ్యవహారాలు, ఆర్థిక లావా దేవీలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి పెరుగుతుంది. స్త్రీలకు ఆభరణాలు, విలాస వస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. లౌక్యంగా వ్యవహరించి మీ పనులు చక్కబెట్టుకోవాల్సి వుంటుంది. **వృశ్చికం** : స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. సోదరీ, సోదరుల మధ్య సంబంధ బాంధవ్యాలు బాగుంటాయి. ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెలకువ అవసరం. ప్రత్యర్థులు మిత్రులుగా మారుతారు. చేస్తున్న ఉద్యోగాలను తొందరపడి వదులుకోవద్దు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. **ధనుస్సు** : ఫైనాన్సు, షేర్ వ్యాపారులు తెలివిగా ప్రవర్తిస్తే మంచి లాభాలు పొందుతారు. బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. కోర్టు వ్యవహారాలు, భూ వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. గృహోప కరణాలు కొనుగోలు చేస్తారు. స్నేహ పరిచయాలు విస్తరిస్తాయి. ఏదైనా అమ్మ కానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. **మకరం** :ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూ టర్ రంగాల వారికి పురోభివృద్ధి. ప్రయాణాల్లోను, బ్యాంక్ వ్యవహారాల్లోను మెలకువ అవసరం. దంపతుల మధ్య కలహాలు తలెత్తుతాయి. మీ పనులు అన్నీ స్వయంగా చూసుకోవడం వలన చాలా నష్టాలు నివారింపబడుతాయి. ఆర్థిక కార్యకలాపాలకు లోటు లేని జీవనం సాగుతుంది. **కుంభం** : వృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. పై చదువుల విషయంలో విద్యార్థుల ఆసక్తిని తల్లిదండ్రులు ప్రోత్స హిస్తారు. పాత మిత్రుల కలయిక మీకు సంతృప్తినిస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయడం వల్ల సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లోని వారికి కార్య క్రమాలు వాయిదా పడటం వల్ల ఆందోళన తప్పదు. **మీనం** : వ్యాపారా భివృద్ధికి చేసే కృషిలో సఫలీకృతులవుతారు. ప్రియతముల కోసం ధనం బాగా వ్యయం చేస్తారు.

# వరి నారుమళ్లు పరిశీలన



నారుమడులను సందర్శిస్తున్న వ్యవసాయాధికారి

నర్సీపట్నం : మండల వ్యవసాయాధికారి కె.ఝాన్సీలక్ష్మి బలిఘట్టం గ్రామంలోని వరి నారుమళ్లను సందర్శించారు. నారుమళ్లలో పాయ తెగులు, కుళ్లు తెగులను ఉన్నట్లు గమనించి నివారణకు వాలిడామైసిన్ 3మిల్లీ మీటర్ల మందును లీటరు నీరు చొప్పన కలిపి ఆకుమడిలో పిచికారీ చేయాలన్నారు. విత్తన శుద్ధి చేయకుండా వేసిన ఆకుమళ్లలో పాయతెగులు ఎక్కువగా కనిపించిందన్నారు. ప్రధానమంత్రి పంట బీమా పథకం కింద రుణాలు తీసుకొనే రైతులందరూ ప్రీమియం చెల్లించాలని, దీని కోసం వ్యవసాయశాఖ వారిని సంప్రదిం చాలన్నారు. వరి పంటకు రూ.560 చెల్లించా లన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జి.స్వామి నాయుడు, ఎంపిఇఒ పిడి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థల ఆక్రమణపై ఫిర్యాదు

నాతవరం : చెర్లోపాలెం ప్రభుత్వ పాఠశాల స్థల ఆక్రమణకు గురైందని లెక్కల ఎన్‌ఆర్‌ఐ పౌండేషన్ సభ్యులు రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. చెర్లోపాలెం గ్రామంలో గల ఎంపియుపి స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు లెక్కల ఎన్‌ఆర్‌ఐ పౌండేషన్ అధినేత లెక్కల వెంకటేశ్వరరావు ముందుకు రావడంతో పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేస్తుండగా పాఠశాలకు వెళ్లే సిమెంట్ రోడ్డుకు తూర్పు వైపున గల ఇంటి యొక్క యాజమాని బిట్టా తాతబ్బాయి, బిట్టా భావనారుషి అడ్డుకోవడం జరిగిందన్నారు.

అంతేకాకుండా బిట్టా బావనారుషి తన ఆవులను స్కూల్‌కు వెళ్లే సిమెంట్ రోడ్డు మీద కట్టి విద్యార్థులకు ఆటంకం కలిగించారన్నారు. దీనిపై సర్వే చేసి తగు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

# ఆరు పంచాయతీ భవనాలకు నిధులు

రోలుగుంట : మండలానికి కొత్తగా భవనాల నిర్మాణం కోసం ఆరు పంచాయతీలకు రూ.90లక్షలు మంజూరయ్యాయని మండల పంచాయతీరాజ్ జేఈ కె.శివసత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వీటిని ఒక్కో పంచాయతీకి రూ.15లక్షల చొప్పున కేటాయించి నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అయితే పంచాయతీ నుంచి 10శాతం వాటా చెల్లించాలని ఆయన చెప్పారు. మంజూరైన పంచాయతీల్లో కొమరవోలు, ఎన్.కొత్తూరు, ఎంకె.పట్నం, వడ్డిప, గుండుబాడు, కొవ్వూరు పంచాయతీలున్నాయన్నారు.

# ఇంగ్లీషు పాఠ్య పుస్తకాలు పంపిణీ

నర్సీపట్నం : ధర్మసాగరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపిపి సుకల రమణమ్మ దంపతుల సొంత నిధులతో 1వ తరగతి ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థినికి రూ.250 ఖర్చు అయ్యే పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఒకటో తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు వచ్చినప్పటికీ ఇంగ్లీషు మాధ్యమం పాఠ్య పుస్త కాలు లేకపోవడంతో 22 మంది విద్యార్థులకు 5 పుస్తకాలు చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రభుత్వ పాఠ శాలలను చదువుకోవాలని అన్నారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సుకల అప్పల నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోతులు బాబోయ్ కోతులు

కొయ్యూరు : మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. కస్తూర్బా పాఠశాల, గిరిజన ఆశ్రమోన్నత బాలికల పాఠశాలల్లోని విద్యార్థినులతో పాటు రాజేంద్రపాలెం గ్రామంలోని ప్రజలపై దాడి చేస్తున్నాయి. గంజాల అప్పారావు(70) వృద్ధుడిపై దాడి చేసి ఎడమ చేతిని కోతి కరవగా నాలుగు కుట్టుపడ్డాయి. అలాగే గ్రామానికి కాయ కూరలు, దుకాణాలు, కిరాణాషాపులు, హోటళ్లపై పడి భీభత్సం సృష్టిస్తున్నాయి.

వెంటనే ఫారెస్ట్ అధికారులు గానీ, పంచాయతీ అధికారులు గానీ పట్టించుకొని కోతులకు అడవుల్లో వదిలి పెట్టాలని గ్రామస్థులు, పాఠశాల విద్యార్థినులు కోరుతున్నారు.

# గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

కొయ్యూరు : గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూ రయ్యాయని స్థానిక గ్రంథాల యాధికారి కన్నబాబు చెప్పారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ పౌండేషన్ నుంచి రూ.20.20లక్షలు కేటాయిం చారన్నారు. ఈ నిధులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మ్యాచింగ్ గ్రాంట్‌గా నిధులు ఇస్తుందన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# నెలాఖరులో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

- ఎస్.రాయవరం మండలం గుడివాడ, పెద్దగుమ్ములూరులో గ్రామదర్శిని కార్యక్రమం
- పర్యటన విజయవంతానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన
- గ్రామాల్లో పర్యటించి వేదికలు, హెలీపాడ్ ఖరారు, ఏర్పాట్లపై అధికారులతో చర్చ
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈ నెలాఖరులో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాలో గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొం టున్న నేపథ్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారు లను ఆదేశించారు. శనివారం ఎస్.రాయవరం మండలం గుడివాడ, పెద్దగుమ్ములూరు, కొత్త రేవుపోలవరం గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి వేదికలు, హెలీపాడ్ స్థలాల ఖరారు, ఇతర ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గ్రామ స్తులతో ముఖ్యమంత్రి ముఖాముఖి చర్చలు జరుపనున్న నేపథ్యంతో పలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించాలని అధికారు లకు ఆయన సూచించారు. ఎన్‌టిఆర్ గృహ పథకం కింద గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహా లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేయాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్ద గుమ్ములూరు గ్రామాన్ని కలెక్టర్ సంద



ర్శించి గ్రామంలో బహిరంగ సభ నిర్వహణకు పటిష్టమైన వేదిక నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తరేవుపోలవరం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించి గ్రామంలో రోడ్లు, పారిశుధ్య పరిస్థితులను, డ్రైన్ల నిర్వహణను పరిశీలించారు. మొక్కలు నాటారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ జి.సృజన, పాయకరావుపేట శాసనసభ్యులు వంగలపూడి అనిత, నర్సీపట్నం ఆర్‌డిఓ, తహశీల్దారు, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు నీట మునిగిన 100 ఎకరాలు

గొలుగొండ : వర్షాలకు సుమారు 100 ఎకరాల్లో పత్తి మొక్కలు నీటమునిగాయి. దీని ప్రభావంతో పైరు ఎదుగుదల మంద గించడంతో పాటు పంట దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా గొలుగొండ, కొయ్యూరు మండలాల్లో 2500 హెక్టార్లలో పత్తి సాగు చేస్తారు. ఈ ఏడాది ఇప్పటి వరకు దాదాపు 1500 ఎకరాల్లో విత్తనాలు నాటగా అవి మొలకెత్తి ప్రస్తుతం 6 నుంచి 9 అంగుళాలు పొడవు ఎదిగాయి. పొలంలో నాలుగు రోజుల పాటు నీరు నిల్వ ఉంటే గులాబి రంగు పురుగు ఆశించ డానికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నదాతలు గత అనుభవాలను గుర్తు చేస్తున్నారు. దుక్కు నుంచి పంట సేకరించే వరకు ఎకరాకు కనీసం రూ.20వేలు పెట్టుబడి అవుతుంది. ఈ ఖర్చుకు 10 నుంచి 12 క్వింటాళ్లు దిగుబడి వస్తేనే మిగులు ఆదాయం వస్తుంది. లేదంటే నష్టాలతో అప్పులు పాలుకాకతప్పదని అన్నదాతలు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు ముందుకొచ్చి నష్ట నివారణ చర్యలపై సూచనలు ఇవ్వాలని రైతు సంఘాల ప్రతినిధులు కోరతున్నారు.

### నాయుడుపాలెంలో

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



పరవాడ : గ్రామాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని లు అన్నారు. శనివారం గ్రామదర్శిని -గ్రామ వికాసం కార్యక్రమంలో నాయుడు పాలెం పంచా యతీలో వీరు పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి వివరించారు. ఆనంతరము రాముడు గారి ఊరిలో రూ.9లక్షలతో సిమెంట్ రోడ్డుమరియు రూ.30 లక్షల జడ్పీ నిధులతో చేరి బండారు పాలెం సిమెంట్ రోడ్డు కు శంకుస్థాపన చేశారు.

మరియు పదిలక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించిన అంగన్‌వాడీ భవనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఎంపీపీ మానవరపు అప్పలనాయుడు, పరవాడ జడ్పీటీసీ పైల జగన్నాధరావు, అనకాపల్లి మార్కెట్ కమిటి మెంబర్ కూంద్రపు శ్రీ రామ్మూర్తి, నాయుడు పాలెం సర్పంచ్ కూంద్రపు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదర్శిని - గ్రామ వికాసం కార్యక్రమంపై సమీక్షా సమావేశం



అచ్యుతాపురం: యలమంచిలి ఎమ్మెల్యే, విశాఖ జిల్లా రూరల్ టీడీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు వెదురువాడలోని తన కార్యాలయ ఆవరణలో శనివారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల టీడీపీ నాయకుల అధి కారులతో గ్రామదర్శిని - గ్రామ వికాసం కార్య క్రమంపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనువాస రావు, సర్పంచ్ మేరుగు కొండమ్మ బాపు నాయుడు, వైస్ ఎంపీపీ ఉమ్మిడి కాసులమ్మ అప్పారావు తదితరులు వున్నారు.

## వరుణదేవుని కటాక్షం కొరకు పూజలు నిర్వహించబడును

### ఆలయ ధర్మకర్త గొర్లె అచ్చింనాయుడు

సబ్బవరం: మండలంలో సబ్బవరపు మేజర్ పంచాయితీలో భాగమైన గొర్లివానిపాలెం గ్రామంలో ఉమారామలింగేశ్వర ఆలయంలో ఈనెల 23వతేదీ సోమవారం వరుణదేవుని కటాక్షం కొరకు పూజలు నిర్వహించబడునని, శనివారం గొర్లెవానిపాలెం గ్రామంలో విలేకర్లకు తెలిపారు. ఆలయ ధర్మకర్త గొర్లె అచ్చిం నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు పండడం కోసం వరుణదేవునికి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పంటలు లేనిదే మానవ మనుగడ కష్టమని, రైతన్నల కోసమే ఈ పూజలు నిర్వహిస్తున్నామన్నారు.

వరుణదేవునికి పూజలు నిర్వహించిన అనంతరం మహా శివునికి 101 బిందెలు నీళ్ళతో సహస్ర ఘటాభిషేకం నిర్వ హించి, బిల్వ పత్రాలతో పూజలు నిర్వహించ బడునని భక్తులకు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా, స్వామి వారి కృపను పొందవలసినదిగా భక్తులను కోరారు.

## శరవేగంగా గొల్లలపాలెం రోడ్డు పనులు

రావికమతం : గొల్లలపాలెం రింగు రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరుపాక పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామానికి పక్కా రహదారి లేక గ్రామస్థులు అవస్థలు పడేవారు. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ పక్కా రహదారి కోసం పలుమార్లు స్పందించి నాబార్డు నిధులు రూ.74లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు గత నెల ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గర్నికం బిఎన్ రోడ్డు నుంచి గొల్లలపాలెం మీదుగా మేడివాడ వరకు 1.8కిలో మీటర్లు మూడు గ్రామాలను అను సంధానం చేసేలా రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులు కూడా సహకరించడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిర్ణీత గడువుకు ముందుగానే పనులు పూర్తి చేయగలమని ఇంజనీరింగ్ అధకారులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామస్థులు తెలుసుకునేందుకే గ్రామదర్శిని

### యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల

యలమంచిలి రూరల్ : గ్రామస్థులు తెలుసుకునేందుకే గ్రామదర్శిని కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని యలమంచిలి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. తెలుగు దేశం పార్టీ చేపట్టిన 'గ్రామ దర్శిని- గ్రామ వికాసం' శనివారం రాంబిల్లి మండలము లోని మర్రిపాలెం, మురకాడ, రాజా రాయుడు పాలెం గ్రామంలో జరిగింది. ఎమ్మెల్యే పంచకర్ల గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు వారి అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మురకాడ గ్రామంలో ఉపాధి హామీపథకం, ఐసిడియస్, ఎస్‌డిపి 14వ ఆర్థిక సంఘం నిధులతో రూ.10లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధూళి రంగనాయకులు, మండల పార్టీ అధ్యక్షులు దినుబాబు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అనిత, తిరుపతిరావు, స్థానిక పంచాయతీ సర్పంచ్, తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల

### అచ్యుతాపురంలో

## గవర్నమెంట్ జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలి



అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతాపురంలో గవర్నమెంటు జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని జాతీయ అవార్డు గ్రహీత, స్థానిక ఇంటిగ్రేటడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు పి.యస్.టి పట్నాయిక్ అన్నారు. శనివారం ఆయన యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు నివాసంలో కలిసి ఈ సంవత్సరంలోనే జూనియర్ కాలేజి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే పంచకర్ల సానుకూలంగా స్పందించి కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కాలేజి ఏర్పాటు చేయలేని పక్షంలో ఆగస్టు 1నుండి నిరాహార దీక్ష చేపట్టి 6వ తేదీ నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనువాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధూళి రంగనాయకులు, సర్పంచ్ లాలం నాగేశ్వరరావు తదితరులు వున్నారు.

## ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలి



కొయ్యూరు : మొక్కలు నాటడం పచ్చదనం పెంపొం దించడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండ గలరని అటవీశాఖ ఫారెస్టర్ చిరంజీవి పేర్కొన్నారు. శనివారం స్థానిక గిరిజన ఆశ్రమోన్నత బాలికల పాఠ శాలలో మొక్కలు నాటారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంద న్నారు. అనంతరం సర్పంచ్ గోకిరి కృష్ణకుమారి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిడదబ్ల్యూ గంగరాజు, సన్యాసి రావు, పాఠశాల హెచ్‌ఎం బోరంగి సత్య నారా యణ, వార్డెన్ ఐ.సత్యవతితో పాటు ఏబిసి రామ చంద్రమహంతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

## అదుపుతప్పి కొండను ఢీకొట్టిన కారు

### కారులో 124 కేజీల గంజాయి స్వాధీనం



అనంతగిరి : మండలంలోని బీసుపురంవద్ద గంజాయి కారు అదుపుతప్పి కొండను డీకొన్నది శనివారం ఉదయం అరకులోయ నుంచి మైదాన ప్రాంతానికి ముంబయి కి చెందిన వసీమ్ అన్వర్ రెహమాన్ రియాజ్ సందీప్ దిలీప్ పాల్ ముగ్గురు యువకులు గంజాయి తో వెలుతున్న సమయంలో బీసుపురంవద్ద కారు అదుపుతప్పి కొండను ఢీకొట్టింది గంజాయి తో కారు వస్తున్నట్లు గా సమాచారం అందుకున్న అనంతగిరి పోలీసువారు హెడ్ కానిస్టేబుల్ నరశింగరావు తనసిబ్బందితో వెళ్లి ముగ్గురు యువకులను కారును కారులోని గంజాయిని స్వాధీన పరచుకొని విచారిస్తున్నారు. గంజాయి 124 కేజీలు ఉంటుందని గుర్తించామని తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఫసల్ బీమా యోజనతో

# రైతులకు మేలు

యలమంచిలి రూరల్ : ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వల్ల రైతులకు మేలు చేకూరుతుందని వ్యవసాయశాఖ ఏడీ మాలకొండయ్య అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి అతివృష్టి, అనావృష్టి కారణంగా ఆర్థికంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికే కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన ప్రవేశపెట్టిం దన్నారు. అర్హులైన రైతులు ఆగస్టు తేదీ 8లోగా మీ సేవ కేంద్రంలో నగదును చెల్లించి నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పథకానికి నమోదు చేసుకునే రైతులు, వ్యవసాయ అధికారి ఇచ్చే సాగు పత్రం, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జతపరచాలని ఆయన తెలిపారు.

## ఇగ్నో ప్రవేశాలకు చివరి తేదీ ఈనెల 31

విశాఖపట్నం: ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ ప్రవేశాల దరఖాస్తు గడువు ఈనెల 31వతేదీతో ముగియనుంది. 2018 జూలై సెషన్‌లో భాగంగా ఈ ప్రవేశాలు చేపడుతున్నట్లు ఇగ్నో విశాఖ రీజియన్ డైరెక్టర్ రాజారావు అన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు యానాం అభ్యర్థులకు విశాఖ ప్రాంతీయ కేంద్రం ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత ప్రవేశం ఈ సెషన్‌లో కూడా కొనసాగుతుందన్నారు. వివరాల కోసం ఉషోదయలోని ప్రాంతీయ కార్యాలయంలో సంప్రదించవచ్చునని అన్నారు.

# గోదావరిలో కొనసాగుతున్న గాలింపు



యానాం: పసుపులంక పడవ ప్రమాదంలో గల్లంతైన వారిలో నలుగురి మృతదేహాలు లభ్యంకాగా మిగిలిన ముగ్గురి విద్యార్థినుల ఆచూకి లభ్యం అయ్యేవరకు గోదావరిలో గాలింపుచర్యలు కొనసాగుతాయని అమలాపురం రెవెన్యూ డివిజినల్ అధికారి వి. వెంకటరమణ తెలిపారు. శనివారం యానాం రాజీవ్‌గాంధీ బీచ్‌రోడ్డులో ఏర్పాటుచేసిన బేస్‌క్యాంప్‌నుండి గాలింపుచర్యలను పర్యవేక్షించారు. అనంతరం ఎన్‌డిఆర్‌ఎఫ్. ఎస్‌డిఆర్‌ఎఫ్, ఫైర్ నావీ బృందాలతో గాలింపుచర్యలపై ఆర్డీవో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుగూ ఎండిఆర్ ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఫైర్ నావీ బృందాలతో గల్లంతైన వారిలో ఆఖరివిద్యార్థిని ఆచూకీ లభ్యమయ్యే ప్రాంతం వరకు నాల్గు బృందాలు ఆరు బోట్లలో గాలింపు కొనసాగుతుందన్నారు. అలాగే స్థానిక మత్స్యకారులను కూడా వారి అనుభవంతో గాలింపు చేపట్టి మృతదేహాలను లభ్యమయ్యేలా సత్వరమే అధికారుల దృష్టికి తీసుకురావలసినదిగా విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ అనిల్‌కుమార్ తివారి, ఎస్డీఆర్‌ఎఫ్ డిఎస్‌పి ఎస్. దేవానందరావు ముమ్మడివరం మండల తహశీల్దారు వీర్రాజు ఐపోలవరం మండ తహశీల్దారు సాగర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సర్వే ఎస్ నాగేశ్వర రావు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చర్చ జరపడంలో తెలుగుదేశం, కాంగ్రేస్‌లు విఫలమయ్యాయి




రాజంపేట : రాయచోటి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటరి అధ్యక్షుడు అకేపాటి అమరనాధరెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవిశ్వాసంపై ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయం పై చర్చ జరపడంలో తెలుగుదేశం, కాలంగ్రేస్‌లు విఫలమైనాయని. ఈ చర్చలవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క శాతం మేలు జరిగిందని చెప్పే ధైర్యం ఏ పార్టీకి లేదు. రాహుల్ గాంధీ హోదా గురించి, ఆంధ్ర రాష్ట్రం గురించి ఓ ఒక్క మాటా మాట్లాడలేదు. సినీ నటి కన్నుగొట్టిన విధంగా పాపులర్ అయ్యేందుకు రాహుల్ ప్రయత్నించారు హోదా పై రాజ్ నాథ్ సింగ్ సమాధానాలకు నోరు మెదపని టిడిపి కనీసం మోడీ ప్రసంగం కూడా ఏ.పి.కి మేలు చేసేవిధంగా లేకపోవడం మరో దారుణం అన్నారు. వైయస్సార్ వలలో టిడిపి పడిందని మోడీ చెప్పి తన స్థాయిని దిగజార్చుకున్నారని వైసిపికి, బిజేపీకి అక్రమ సంబంధం తెలుగుదేశం అంటగట్టింది. బిజేపి ప్రభుత్వంపై మొట్టమొదటిసారి అవిశ్వాసం పెట్టింది వైయస్సార్ కాంగ్రేస్ పార్టీనే. చంద్రబాబు హోదా కంటే ప్యాకేజీ మేలంటూ, అవిశ్వాసం వల్ల ఫలితం లేదంటూ రాజీనామాల వల్ల ఉపయోగంలేదంటూ ప్రతిసారి హోదా అంశాన్ని సమాధి చేసే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ నెల 24 న జరిగే బంద్ ను విజయవంతం చేస్తాం. టిడిపి, బిజేపి, కాంగ్రేస్ డ్రామాలపై ప్రజలకు స్పష్టత వచ్చింది. హోదా ఎందుకు సాధ్యంకాదు, కేంద్ర క్యాబినేట్ తలచుకుంటే ఒక్క గంటలో హోదా వస్తుందని తెలిపారు.

# భీమిలిపట్నంలో వైద్య సేవలను ఆరాతీసిన మంత్రి గంట శ్రీనివాసు



విశాఖపట్నం: మంత్రి గంటా శ్రీనివాసు మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, డాక్టర్ ఆర్ రమేష్ కలిసి భీమిలిపట్నం మండలంలోని లక్ష్మీపురం గ్రామమును సందర్శించారు. గ్రామంలో సంభవించిన జ్వరములు మరియు ఇతర సీజనల్ వ్యాధుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జ్వరముతో బాధపడుతున్న వ్యక్తులతో స్వయంగా మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్ధ్యంపై ఆరాతీసి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారిణి కృష్ణవేణిని ఆదేశించారు. మంచినీటి సరఫరాను పర్యవేక్షించాలని, క్లోరినేషన్ చేయంచాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న మెడికల్ క్యాంపును సందర్శించి వైద్యాధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గ్రామములో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి జ్వరపీడితలను గుర్తించి ప్రధమ చికిత్స అందించాలని అత్యవసర కేసులను ఆలస్యం చేయకుండా ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ దోమలు పెరగకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమ తెరలు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ కళ్యాణప్రసాద్ మరియు వారి బృందం, ఆర్ తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వెంకటలక్ష్మీ మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## చేతివృత్తి కోర్సులకు 27న ఇంటర్వ్యూలు

యానాం: జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా వివిధ చేతివృత్తులలో శిక్షణ పొందేందుకు ఈ నెల 27 నుండి 28 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. హస్తకళలు, కొబ్బరి పీచుతో చేయు వస్తువుల తయారిలో శిక్షణ పొందుటకు, కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు చేసుకున్నవారికి ఈ నెల 27న ఉదయం 9 గంటలకు ఎంబ్రయడరీ క్వయర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 28న ఇన్‌ప్లాంట్, ఎంబ్రయడరీ మరియు ఫైర్ శిక్షణ ఇచ్చువారికి టీచర్స్‌కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు స్థానిక జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఆఫీసువేళ్ళలో అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

తాళ్లరేవు: బంగాళఖాతంలో ఏర్పడిన వాయువుగుండం ప్రభావంవలన కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల రైతు సంఘం అధ్యక్షులు పుప్పాల విష్ణుమూర్తి కోరారు. ఖరీఫ్ పంట ప్రారంభంలోనే రైతులకు వర్షాల రూపంలో తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. మండలంలో చాలామంది రైతులు నారుమడులు వెదజల్లు పద్ధతిని సాగు ప్రారంభించారన్నారు. భారీ వర్షాకారణంగా చాలా వరకు నారు మడులు పాడైపోయాయని, వెదజల్లిన విత్తనాలు పనికిరాకుండా పోయాయన్నారు. దీంతో రైతులు వరిసాగు చేసే స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జరిగిన నష్టాన్ని పరిశీలించి నష్టపోయి రైతులకు ఉచితంగా విత్తనాలు అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంటింటికి రేషన్ సరఫరా

పెద్దాపురం: ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సరఫరాచేస్తున్న రేషన్ సరుకులను త్వరలో ప్రభుత్వం ఇంటింటికి సరఫరా చేయడానికి పథకం ప్రారంభించనున్నదని పద్దాపురం ఆర్‌డిఒ వసంతరాయుడు అన్నారు. రేషన్ సరఫరాలో అనేక అవకతవకలు జరుగుచున్నవని, వాటిలో క్వాలిటీ లేవని తెలిసిన సరుకులను తిరిగి పంపాలని, వాటిని సరఫరా చేయరాదని అన్నారు. ప్రతి షాపు ఉదయం 8 గంటల నుండి 12 వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 వరకు తెరచి ఉంచాలని తెలిపారు. డీలర్లు అవినీతికి పాల్పడినట్లు గుర్తిస్తే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకొబడునని, షాపులు రద్దుచేయబడునని తెలిపారు. రేషన్ షాపు వద్ద రేట్లుతో కూడిన వివరాలు తప్పనిసరిగా ప్రకటించాలని తెలిపారు. వేలిముద్రలు పడనివారిని విఆర్‌వోలు గుర్తించి రేషన్ సరుకులు సరఫరా చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎండిఒ వసంతమాధవి, ఎంపిపి గుడాల రమేష్, ఎంఆర్ఒ బాల సుబ్రమణ్యం, ఎంఎస్ఒ లక్ష్మీకుమారి, రేషన్‌షాపుల డీలర్లు పాల్గొన్నారు.

## ఉచితంగా పాఠ్యాంశ పుస్తకముల పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం వారు పంపిణీ చేసిన ఉచిత పాఠ్యంశ పుస్తకములను దేవస్థానం అధికారులు ఏసి ఈరంకి. జగన్నాధరావు, పిఆర్వో తులా.రాముడు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా వనం మనం

రావులపాలెం : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వనం-మనం కార్యక్రమాన్ని చేపట్టారని ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగన్నాధరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ నేటి వాతావరణంలో పెను మార్పులు చేసుకుంటున్నాయని, వృక్షాల శాతం తక్కువై ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని, దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎ.విద్యార్థికి అభినందనలు



కాకినాడ : చార్టడ్ అకౌంటెంట్ (సి.ఎ) పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థిని పలువురు అభినందించారు. కాకినాడ గ్రామీణం తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎలిగంటి శివాజీగణేష్ సి.ఎ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాడు.గ్రామం నుండి సి.ఎ పూర్తి చేసుకున్న మొదటివ్యక్తి శిశాజీగణేష్‌ను గ్రామ ఉపసర్పంచ్ బెజవాడ సత్యన్నారాయణ తన స్వగృమంలో దుశ్శాలువా లతో పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈసంధంర్భంగా బెజవాడ మాట్లాడుతూ తమ గ్రామం నుండి సి.ఎ పూర్తిచేసి యువతకు ఆదర్శంగా నిలిచిన శివాజీగణేష్‌కు గ్రామ ప్రజల తరుపున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. గణేష్ భవిష్యత్తులో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకాడ ఈశ్వరరావు, గొల్లకోట వెంకటేశ్వరరావు, బెజవాడ యూత్ సభ్యులు ప్రసాద్, నాగు, సాంబ, సుబ్బు, రాజా, వీర్రాజు తదితరులు పాల్గొని శివాజీ గణేష్‌ను అభినందించారు.

## ప్రకృతిని పెంచడం మన బాధ్యతగా స్వీకరించండి

### ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: పెద్ద, పెద్ద చదువులు చదవచ్చు, పెద్ద ఉద్యోగాలు చేయవచ్చు, అధిక ధనవంతులు కావచ్చు, రాజకీయాలలో పెరిగి పెద్ద పదవులు పొందవచ్చు ఎన్ని చేసిన మీరు నాటి పెంచిన మొక్క ఒక్కటే పదిమందికి నీడనిచ్చి ఆదరించేది మొక్కమాత్రమేనని ఉపముఖ్యమంత్రి హెూంమంత్రి చినరాజప్ప అన్నారు. శనివారం ఉదయం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో 80 లక్షలు మొక్కలు నాటడానికి ముఖ్యమంత్రి ప్రణాళిక చేశారు. అందులో భాగంగా పెద్దాపురంలో లక్ష మొక్కలు నాటి వనం-మనం కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు.

పెద్దాపురం వనంతో పచ్చగా ఉండేలా ప్రతిఒక్కరూ ఒక మొక్కనాటితే అది పెరిగి పెద్దదైన తరువాత దానిని చూసి ఆనందించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజా సూరిబాబురాజు, ఆర్‌డిఒ వసంత రాయుడు, ప్రిన్సిపాల్ ముని రామయ్య, డిస్పీ సిహెచ్ రామారావు, విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రప్రతిపత్తికి ఏకగ్రీవ ఆమోదం

యానాం: పుదుచ్చేరికి రాష్ట్రప్రతిపత్తి ఇవ్వాలంటూ అసెంబ్లీలో శుక్రవారం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అసెంబ్లీలో రాష్ట్రానికి రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని ముఖ్యమంత్రి వి. నారాయణసామి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ మేరకు కేంద్ర ఇచ్చే గ్రాంటు ఇన్ ఎయిడ్ 70 శాతం నుండి 25 శాతానికి తగ్గించారని సభాదృష్టికి తీసుకువచ్చారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు కేంద్రం 42 శాతం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తుందని పుదుచ్చేరి కేంద్ర ఆర్థిక సంఘంలో పెట్టకపోవడంతతో నిధుల లభ్యత తగ్గిపోయిందన్నారు. కేంద్ర తక్షణం పుదుచ్చేరిని 15వ ఆర్థిక సంఘంలో చేర్చాలని అన్ని పార్టీలు డిమాండ్ చేశాయి. జిఎస్‌టి పాలసీని అమలుచేస్తుంనందున్న రాష్ట్రప్రతిపత్తి హెూదాను ఇవ్వాలని పుదుచ్చేరి అన్ని రంగాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గవర్నర్ కేవలం సహాయ పడటం, సలహాలు ఇవ్వడం వరకే అని మరో తీర్మానాన్ని ఆమోదించారు.

## లారీ ఢీకొని సైక్లిస్టుకు తీవ్రగాయాలు

రావులపాలెం : లారీ ఢీకొని సైక్లిస్టుకు తీవ్రగాయాలైన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ఈతకోటకు చెందిన యర్రంశెట్టి సత్యనారాయణ గురువారం రోజు కూలి రీత్యా జాతీయ రహదారి వెంబడి వెళుతుండగా టోల్ గేట్ సమీపంలో తణుకు నుండి రావులపాలెం వైపు వస్తున్న ఎపి16 టిజి 4678 నెంబరు గల లారీ ఎదురుగా ఢీకొనడంతో సత్యనారాయణ కాలికి గాయం కావడంతో అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విరివిగా మొక్కలు నాటాలి




కాకినాడ : వాతావరణ సమతుల్యత కొరకు ప్రతిఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీచైతన్య పాఠశాల ఇన్‌చార్జి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు.

గోగ్రీన్ ఇండియా మిషన్‌లో బాగంగా శనివారం స్థానిక శాంతినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలనుండి మదర్ థెరిస్సా విగ్రహం వరకు అవగాహనా ర్యాలీ జరిగింది. మొక్కలు నాటాలని, సంరక్షించాలని విధ్యార్ధిని విద్యార్థులు నినాదాలు చేసారు. ఈసంధర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రతి విధ్యార్థి పుట్టిన రోజు, శుభకార్యాల సమయాలలో మొక్కలు నాటి పెంచాలని సూచించారు. మొక్కలతోనే భవిత ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి మహాప్రభో....

కాకినాడ : మాకు న్యాయం చేయండి మహాప్రభో అంటూ ఒక వృధ్ధురాలు కాకినాడ కలెక్టర్ కార్యాలయంఎదుట వృద్దురాలు దీక్షకు దిగారు. గత నాలుగు రోజులుగా దీక్ష చేస్తున్నా పట్టించుకోవడంలేదని కూసిమంచి సీతాయమ్మ ఆవేదన వ్యక్తం చేసారు. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరిజిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామానికి చెందిన సీతాయమ్మ వారి కుటుంబ సభ్యులు మీడియాకు తెలుపుతూ జిల్లా ఎస్.పి మరియు ప్రత్తిపాడు సీ.ఐ ఇచ్చిన పత్రికా ప్రకటనలను తీవ్రంగా ఖండించారు. సీతాయమ్మ భర్త కూసిమంచి సుబ్రమణ్యం పేరుమీదభూమి ఉందని, ఆభూమి విషయంలో మాకు మరియు ఇతరులకు తగాదాలు ఉన్నాయని తెలిపారు. ఈక్రమంలో మాప్రత్య ర్థులు నాపైనా, కుటుంబ సభ్యులపై దాడులు చేస్తున్నారని, ఈవిషయంపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని(ఎ.ఫ్.ఐ.ఆర్ నెంబరు144/2017) క్రింద పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసారని చెప్పారు. తగిన సాక్ష్యాధారాలున్నా వారిపై పోలీసులు చర్యలు తీసుకోకుండా కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. మాప్రత్యర్థుల నుండి మాకు ఎటువంటి రక్షణ కల్పించ లేదని ఆవేదన వ్యక్తంచేసారు.



పోలీసులు పలు పత్రికల్లో పేర్కొన్నట్లు మాకు మా ప్రత్యర్ధులకు ఎటువంటి బంధుత్వం లేదని అన్నారు. కేసు విషయంలో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మేము ఆభూమిలోకి ప్రవేశించలేదు, కాని మాప్రత్యర్థులు అధికారుల ఆదేశాలను ప్రక్కనపెట్టి భూమిలోకి ప్రవేశించారు. వారు చొరబడినట్లు పూర్తి ఆధారాలున్నాయన్నారు. భూమికి సంబంధించిన అన్ని పత్రాలు మాదగ్గర ఉన్నాయన్నారు. నిందితులపై తగు చర్యలు తీసుకొని తమ దగ్గర ఉన్న పత్రాలను పరిశీలించి తమ భూమిని తమకు అప్పగించాలన్నారు. లేని పక్షంలో సోమవారం ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని సీతాయమ్మ తెలిపారు.

# చిత్రభాను

## 'జై లవకుశ'కు అరుదైన గౌరవం



కథానాయకుడు ఎన్టీఆర్ నటించిన 'జై లవకుశ' చిత్రానికి అరుదైన గౌరవం దక్కింది. ఈ సినిమాను దక్షిణ కొరియాలో నిర్వహించిన 'బుచాన్ ఇంటర్నేషనల్ ఫెన్టాస్టిక్ ఫిల్మ్ ఫెస్టివల్'లో ప్రదర్శించారు.

ఉత్తమ ఆసియా చిత్రాలు విభాగంలో శనివారం ఉదయం దీన్ని ప్రదర్శించారు. ఈ చిత్రోత్సవంలో ప్రదర్శించబడిన తొలి తెలుగు సినిమా ఇది కావడం విశేషం. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ.. పలువురి ట్వీట్లను రీట్వీట్ చేసింది.

ఎన్టీఆర్ తొలిసారి త్రిపాత్రాభినయం చేసిన సినిమా ఇది. బాబీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై కల్యాణ్‌రామ్ సినిమాను నిర్మించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. రాశీఖన్నా, నివేదా థామస్ కథానాయికలు. గత ఏడాది సెప్టెంబరులో విడుదలైన ఈ సినిమా విజయం సాధించింది. సినిమా బాక్సాఫీసు వద్ద మొత్తం రూ.128 కోట్లు వసూలు చేసినట్లు విశ్లేషకులు అంచనా వేశారు.

ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ 'అరవింద సమేత'లో నటిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకుడు. పూజా హెగ్డే కథానాయిక. ఈషా రెబ్బా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. మరోపక్క ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కించనున్న మల్టీస్టారర్‌లోనూ ఎన్టీఆర్ నటించనున్నారు. రామ్‌చరణ్ ఇందులో మరో కథానాయకుడు.

## వేణు ఊడుగుల దర్శకత్వంలో..?



శ్రీవిష్ణు హీరోగా నటించిన నీదీ నాదీ ఒకేకథ చిత్రంతో వేణు ఊడుగుల దర్శకుడిగా పరిచయమయ్యారు. తొలి ప్రయత్నంలోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన తన తదుపరి చిత్రాన్ని త్వరలో సెట్స్‌పైకి తీసుకొచ్చే ప్రయత్నాల్లో వున్నారు. తెలంగాణ నేపథ్యంలో రొమాంటిక్ పిరియాడిక్ డ్రామాగా ఈ సినిమా సాగుతుందని, ఈ చిత్రం కోసం కథానాయికగా సాయిపల్లవిని ఎంపిక చేసుకున్నారని తెలిసింది. కాగా ఇందులో హీరోగా శర్వానంద్ నటించనున్నట్లు తాజా సమాచారం. ఇటీవల దర్శకుడు వేణు వినిపించిన కథ నచ్చడంతో ఇందులో హీరోగా నటించడానికి శర్వానంద్ సుముఖతను వ్యక్తం చేసినట్లు తెలిసింది. శర్వానంద్ ప్రస్తుతం హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న పడి పడి లేచె మనసు చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో వుంది.

## మోహిని ప్రతీకారం



త్రిష కథానాయికగా నటించిన తమిళ చిత్రం మోహిని అదే పేరుతో తెలుగులో అనువాదమవుతున్నది. ఆర్.మాదేష్ దర్శకుడు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని లక్ష్మి పిక్చర్స్ సంస్థ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ నెల 27న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు చిత్ర విశేషాలు తెలియజేస్తూ హారర్ కథాంశమిది. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ అందరిని ఆకట్టుకుంటున్నది. తనకు జరిగిన అన్యాయంపై ఓ యువతి మోహినిగా మారి ఎలా ప్రతీకారం తీర్చుకుందన్నదే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. త్రిష అభినయం ప్రధానాకర్షణగా నిలుస్తుంది.

గ్రాఫిక్స్ హంగులు ప్రేక్షకుల్ని అలరిస్తాయి అన్నారు.

జాకి, యోగిబాబు, పూర్ణిమ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వివేక్ మెర్విన్, సినిమాటోగ్రఫీ: ఆర్.బి.గురుదేవ్, ఎడిటర్: దినేష్ పూనరాజ్, నిర్మాతలు: ఎస్.లక్ష్మణ్‌కుమార్, శ్రీనివాసరావు పల్లెల, కరణం మధులత.

## వృద్ధిమాన్ సాహాకు బ్రిటన్‌లో శస్త్రచికిత్స: బీసీసీఐ

దిల్లీ: టీమిండియా వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా శస్త్రచికిత్స కోసం మాంచెస్టర్ వెళ్లనున్నాడని బీసీసీఐ అధికారికంగా ధ్రువీకరించింది. జులై చివరి వారంలో లేదంటే ఆగస్టు మొదటి వారంలో అతడు చికిత్సం కోసం బయలుదేరతాడని వెల్లడించింది. వృద్ధిమాన్ సాహా భుజం గాయంతో భాదపడుతున్నాడు. జులై చివర్లో లేదంటే ఆగస్టు తొలి వారంలో అతడు మాంచెస్టర్‌లో డాక్టర్ లెనార్డ్ ఫంక్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స చేయించుకుంటాడు. ఇప్పటి వరకు టీమిండియా మేనేజ్‌మెంట్, బీసీసీఐ ఆపరేషన్స్ జీఎంతో ఎల్లప్పుడూ సమన్వయంతో ఉంటూ జాతీయ క్రికెట్ అకాడమీ సాహాకు చికిత్స అందించింది అని బీసీసీఐ ప్రకటించింది.

ఫిట్‌నెస్ సమస్యల కారణంగానే ఆగస్టు తొలి వారం నుంచి ఇంగ్లాండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు సాహాను ఎంపిక చేయని సంగతి తెలిసిందే. సాహా, భువనేశ్వర్, బుమ్రా, కేదార్‌కు జాతీయ క్రికెట్ అకాడమీలో జరుగుతున్న చికిత్స గురించి విమర్శలు రావడంతో సాహా గాయానికి సంబంధించిన పూర్తి టైమ్‌లైను బీసీసీఐ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. జనవరిలో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి రాగానే సాహా ఎన్‌సీఏలో రిపోర్టు చేశాడు. ఆ తర్వాత అతడికి అల్ట్రాసౌండ్ గైడెడ్ ఇంజెక్షన్లను ఇచ్చారు. కాస్త కోలుకున్న తర్వాత ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరఫున ఆడాడు. మళ్లీ బొటనవేలి గాయంతో ఎన్‌సీఏలో చేరాడు. ఈ నేపథ్యంలో ముంబయిలోని కోకిలాబెన్ అంబాని ఆస్పత్రిలో ఎముకల వైద్యుడు డాక్టర్ దిన్షా పర్దీవాలాతో అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ ఇచ్చినా సాహా కోలుకోక పోవడంతో శస్త్రచికిత్స అవసరం దిన్షా అభిప్రాయపడ్డారు.

## ఎన్డీయే నుంచి వైదొలిగాం

### పార్లమెంట్‌లోనూ భాజపా మోసం చేసింది

### తెదేపా ఎంపీ సుజనా చౌదరి

దిల్లీ: అవిశ్వాసంలో నెగ్గకున్నా.. ఏపీ సమస్యలపై రోజంతా పార్లమెంట్‌లో చర్చ జరిగేలా చేయడమే తమ విజయమని తెదేపా ఎంపీలు అన్నారు. మోదీ సర్కారు అసమర్థతను జాతీయ స్థాయిలో చాటామన్నారు. ప్రధాని మోదీ మాత్రం మాటల గారడీ, అసత్యాలకే పరిమితమయ్యారని విమర్శించారు. కేంద్రం తలచుకుంటే న్యాయం చేయగలదని.. కానీ చేయట్లేదని తెదేపా ఎంపీ సుజనా చౌదరి అన్నారు. ఒకసారి విభజన బిల్లు పాస్ అయిన తరవాత అధికారంలో ఎవరున్నారనేది కాకుండా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా పనిచేయాలన్నారు. భాజపా నుంచి మేమందరం ఎప్పుడో బయటకి వచ్చేశాం. నాలుగు సంవత్సరాలు ఏపీకి న్యాయం చేస్తారని ఎదురుచూశాం.

## భాజపాను వెళ్లగొట్టి.. దేశాన్ని కాపాడండి

### భాజపాపై మమతా బెనర్జీ ధ్వజం



కోల్‌కతా: భారతీయ జనతా పార్టీపై మరోసారి మాటల దాడికి దిగారు పశ్చిమ్‌బంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. పశ్చిమ్‌బంగాలో ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఘటనను ఉటంకిస్తూ.. టెంటే సరిగ్గా వేసుకోలేని వారు.. ఈ దేశాన్ని ఎలా నిర్మిస్తారు? అంటూ దుయ్యబట్టారు. భాజపాను వెళ్లగొట్టి.. దేశాన్ని కాపాడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

అమరవీరుల దినోత్సవం సందర్భంగా కోల్‌కతాలో ఏర్పాటుచేసిన మెగా ర్యాలీలో పాల్గొన్న మమతాబెనర్జీ.. 2019 ఎన్నికల కోసం పార్టీ కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా భాజపాపై విమర్శల వర్షం కురిపించారు. మేం ప్రధాని కుర్చీ గురించి బాధపడట్లేదు. మా బాధంతా దేశ ప్రజల గురించే. భాజపాను వెళ్లగొట్టి.. దేశాన్ని రక్షించాలనేదే మా ఆకాంక్ష. ఇందుకోసం భాజపా హఠావో.. దేశ్ బచావో కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్నాం. అంతేగాక.. వచ్చే ఏడాది జనవరిలో కోల్‌కతా వేదికగా మెగా ర్యాలీ ఏర్పాటుచేస్తాం. ఆ సభకు పలు రాజకీయ పార్టీల నేతలు హాజరవుతారు అని దీదీ చెప్పుకొచ్చారు.

అనంతరం ఇటీవల మిద్నాపూర్‌లోని మోదీ సభలో చోటుచేసుకున్న ఘటనను ప్రస్తావిస్తూ.. టెంట్లనే సరిగ్గా వేసుకోలేనివారు.. దేశాన్ని ఎలా నిర్మిస్తారు? అని ఎద్దేవా చేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో భాజపా సంఖ్యాబలం గణనీయంగా పడిపోతుందన్నారు. ఆ పార్టీకి కనీసం 100సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. శుక్రవారం జరిగిన అవిశ్వాసం గురించి మట్లాడుతూ.. ఆ సంఖ్యలన్నీ లోక్‌సభలో మాత్రమే. బయట ప్రజాస్వామ్య దేశంలో భాజపా విజయం సాధించలేదు అని అన్నారు.

ఇటీవల ప్రధాని మోదీ పశ్చిమ్‌బంగాలోని మిద్నాపూర్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో మోదీ ప్రసంగిస్తుండగా.. ఓ టెంట్ కుప్పకూలింది. ఈ ఘటనలో 90 మందికి పైగా గాయపడ్డారు.

## రసాయనాలు ఉగ్రవాదుల చేతిలో పడకుండా ముందస్తు భద్రత

### ఇండో-యుఎస్ వర్క్‌షాప్‌లో నిపుణుల సూచన

సాగర్‌నగర్ : రసాయన పదార్థాలు రెండు వైపులా పదునున్న కత్తి లాంటివి వాటిని మానవ హితంగా పారిశ్రామిక అవసరాలకు వాడుకుంటున్న సమయంలో ఉగ్రవాదుల చేతిలో పడి రసాయనిక ఆయధాలుగా మారకుండా ముందస్తు భద్రత పాటించాల్సిన అవసరం ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించన 'ఇండో-యుఎస్' వర్క్‌షాప్‌లో నిపుణులు హెచ్చరించారు.శనివారం జరిగిన ముగింపు సభలో కార్యక్రమ నిర్వాహక వర్గంకు చెందిన పసిఫక్ నార్త్ వెస్ట్ నేషనల్ లేబొరేటరీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ క్లిఫర్డ్ గ్లంజ్ మాట్లాడుతూ రసాయన దాడులు, ఆయుధాలు వల్ల మానవ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. రసాయనాలతో విధ్వంసం ఏ విధంగా సృష్టించవచ్చో తీవ్రవాదులు, నేరస్తులు ఇంటర్‌నెట్ సహాయంతో పరిశీలిస్తుంటారని తెలిపారు.పారిశ్రామిక అవసరాల కోసం నిల్వచేసుకునే రసాయనాల పై భద్రత కట్టుదిట్టం చేసుకోవాల్సి ఉందన్నారు. పరిశ్రమలు రసాయనాల విషయంలో భద్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచిచారు. సంస్థకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కెన్నెత్ ఫెర్గూసన్ మాట్లాడుతూ రసాయనిక దాడుల జరిగిన వెంటనే ఏ విధంగా అప్రమత్తం అవ్వాలో వివరించారు. దాడులకు ముందుగానే గుర్తించగలిగితే భారీ ప్రాణ నష్ఠం, ఆస్తి నష్ఠం నివారించవచ్చునన్నారు.

రసాయనిక ఆయుధాల తనిఖీనిపుణుడు,ప్రోహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్ నాణ్యత ప్రమాణాల అధికారి డాక్టర్ రామ నారాయణన్ మాట్లాడుతూ రసాయన పరిశ్రమలు పెరిగిన కొద్ది సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రమాదకర రసాయనాలను ఉద్దేశ్యపూర్వకంగా వాతావరణంలోకి విడిచిపెట్టి ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే చర్యలపై చట్టాలు కఠినంగా అమలుచేయాలన్నారు. ఉగ్రవాదులు





ప్రపంచంలోకి వివిధ దాడులలో రసాయనిక ఆయుధాలు వాడే ప్రమాదం ఉన్నట్లుగా ముందస్తు హెచ్చరికలు ఉన్నాయన్నారు. దీని పై ప్రజలను, పరిశ్రమలను అప్రమత్తం చేయడానికి అంతర్జాతీయ స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు అవసరమన్నారు.

కార్యక్రమ నిర్వాహకులలో ఒకరయిన పసిఫిక్ నార్త్ వెస్ట్ నేషనల్ లేబొరేటరీ శాస్త్రవేత్త డాక్టర్ రాధాకిషన్ మోతుకూరి ప్రమాదకర రసాయనాలతో దాడులు జరిగిన సమయంలో నష్ఠ నివారణా చర్యలు, రక్షణ వ్యూహాలను వివరించారు. అంతర్జాతీయంగా రూపొందించిన హెల్త్ కోడ్ నంబర్ (హెచ్‌సిఎన్) సహాయంతో రసాయన దాడుల సమయంలో ఏవిధంగా భద్రతా చర్యలు చేవట్ట వచ్చో తెలుస్తుందన్నారు.

ఇండియన్ ఇంనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త జి.వి.మాధవ శర్మ మాట్లాడుతూ పారిశ్రామిక ఉత్పత్తుల రంగం ఉత్తర అమెరికా నుంచి యురోపియన్ దేశాలకు ఆక్కడి నుంచి ఆసియా, ఆసియా పసిఫిక్ దేశాలకు విస్తరిస్తోందన్నారు. జాతీయంగా, ఆంతర్జాతీయం పరిశ్రమలకు అవసరం అయిన రసాయనాల రవాణా విషయంలో భద్రతకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు.

ఒక దేశం, ప్రాంతం నుంచి పరిశ్రమలకు రసాయనాలు సరఫరా చేసే క్రమంలో అరాచక శక్తుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమానికి, గీతం యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ, గీతం సైన్స్ సలహదారు ప్రొఫెసర్ కె.లక్ష్మణ్‌దాస్, వివద దేశాల నిపుణులు, స్థానిక పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

## క్రికెట్ ఆడితే... పెళ్లి కాదని ఏడిపించారు

### డ్యాన్స్ చేస్తూ చాలా ఎంజాయ్ చేసేదాన్ని : మిథాలీరాజ్



దిల్లీ: క్రికెట్ ఆడితే.. పెళ్లి కాదని ఏడిపించారట భారత మహిళల క్రికెట్ జట్టు సారథి మిథాలీరాజ్‌ను. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు. ఇంతకీ మిథాలీని ఎవరు అలా ఏడిపించారో తెలుసా.. ఆమె తాతయ్య, నానమ్మలట. ఇటీవల ఓ వెబ్ షోలో పాల్గొన్న మిథాలీ ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. మంచి డ్యాన్సర్ అవ్వాలన్నది అమ్మ కోరిక అయితే క్రికెటర్ కావాలన్నది నాన్న అభిలాష అని మిథాలీ చెప్పుకొచ్చిందది.

నన్ను మంచి డ్యాన్సర్ చేయాలని మా అమ్మకు ఉండేది. క్రికెట్ ఆడటం మొదలు పెట్టకముందు ఎప్పటి నుంచో నేను డ్యాన్స్ నేర్చుకోవడం మొదలుపెట్టాను. అప్పట్లో నా ఫస్ట్ ఛాయిస్ డ్యాన్స్‌కే. డ్యాన్స్ చేస్తూ చాలా ఎంజాయ్ చేసేదాన్ని. కానీ, కొన్ని కారణాల వల్ల క్రికెట్ నా కెరీర్‌లో తప్పనిసరైంది. ఆ రోజుల్లో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోవడం సవాలుతో కూడుకున్నదే. నేను క్రికెటర్ అవ్వాలని అనుకుంటున్నట్లు చెబితే మా తాతయ్య, నానమ్మ నమ్మలేదు. మా కుటుంబంలో ఎవరూ క్రీడాకారులు లేదు.

మగవాళ్లతో కలిసి క్రికెట్ ఆడేందుకు మా తాతయ్య, నానమ్మలు అంగీకరించారు. ఎవరూ నిద్రలేవక ముందే నేను లేచి ప్రాక్టీస్‌కు వెళ్లేదాన్ని. తిరిగి సాయంత్రం వచ్చేదాన్ని. ముఖం అంతా జిడ్డుగా మారేది. అక్కడక్కడా పగుళ్లు కూడా వచ్చేవి. అవి చూసి మా తాతయ్య-నానమ్మలు నన్ను ఏడిపించేవారు. క్రికెట్ ఆడటానికి వెళ్లి ఇలా ముఖమంతా పగులకొట్టుకుని నిన్ను పెళ్లి చేసుకోడానికి ఎవరూ రారు అని ఆటపట్టించేవారు అని చెప్పింది మిథాలీ.

గత ఏడాది వన్డే ప్రపంచకప్‌లో మిథాలీ ఆరు వేల పరుగుల మైలు రాయిని అందుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో కూడా మిథాలీ రెండు వేల పరుగుల క్లబ్‌లో చేరింది.

## ఎంపీ హరిబాబుకు ఘనస్వాగతం



విశాఖపట్నం: శనివారం ఢిల్లీ నుండి వచ్చిన విశాఖపట్నం విమానాశ్రయంలో ఎంపీ డా.కంభంపాటి హరిబాబును విమానాశ్రయంలో స్థానిక బీజేపీ నాయకులు కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.

పార్లమెంటులో విపక్షాలను, టీడీపీని ఉద్దేశించి హరిబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలను, 60% నిధులను ఇచ్చి ఆదుకుందని తెలిపారు. 10 సంవత్సరాల కాల పరిమితిలో నెరవేర్చాల్సిన విభజన హామీలను కేవలం నాలుగేళ్లలో పూర్తి చేసిందని తెలిపారు. కడప ఉక్కు ఫ్యాక్టరీని, అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీని మంజూరు చేసిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పృథ్వీరాజ్, నరేంద్ర ప్రకాష్, ప్రకాష్ రెడ్డి, రాజకుమారి, అజయ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు దుర్గరాజు, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, పార్లమెంట్ కన్వీనర్ నాయుడు, అసెంబ్లీ కన్వీనర్ విజయానందరెడ్డి, పాలిమేర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి



భీమునిపట్నం : ఇటీవలే గ్రామంలో డెంగ్యూ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలం లోని లక్ష్మీపురం గ్రామంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే గ్రామాలలో డెంగ్యూ వ్యాధిబారిన పడి మృత్యువాత పడుతున్నారని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అంతే కాకుండా దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కాగా అక్కడ కాలువలు శుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. నిల్వ నీరు ఉండకూడదని తెలిపారు. అయితే ఆ గ్రామంలో అందుబాటులో డాక్టర్ లేరని, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రైవేట్ ఆసుపత్రికి వెలుతున్నట్లు తెలుసుకున్న గంటా ఆ గ్రామంలో ఉన్న ఆశా వర్కర్ల పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

గ్రామంలో ఎవరి కైనా ఇబ్బందులు కలిగిన ఊరుకునేది లేదని అన్నారు. దాంతో అక్కడ ఆర్ఎంపి డాక్టర్ లు ఖచ్చితంగా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలోసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాన్ని సంరక్షించుకోవాలి

# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దండి

- నగరం పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావు
- జలాలు కాలుష్యం చేయరాదు
- సమత కళాశాల విద్యార్థులు ర్యాలీ
- సీఎంఆర్, ఎంఎం సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శన జెండా ఊపి ప్రారంభించిన ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర రావు

విశాఖ సిటీ : విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నగరానికి దగ్గరగా ఉన్న సముద్రాన్ని కాపాడుకోవాలని అందుకు విశాఖ వాసులంతా కృషి చేయాలని నగరంలోని ప్రముఖ కళాశాలకు చెందిన సమత విద్యార్థులు, 91.1 ఎఫ్ఎం సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ నగరం బీచ్ రోడ్డులో "మన సిటీ, మన బీచ్ పేరిట విశాఖ సాగర తీరంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమానికి విశాఖ ట్రాఫిక్ ఏసీపీ కింజరాపు ప్రభాకరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ హాజరయ్యారు. సముద్ర జలాల పరిరక్షణ చాలా అవసరమని అన్నారు. సముద్ర జలాలను కాలుష్యం చేయరాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకున్ననాడ స్మార్ట్ సిటీలలో మన విశాఖ నెం. 1 స్థానానికి చేరుకోగలదని సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ పేర్కొన్నారు. ఆర్.కె. బీచ్ నుండి తెన్నేటి పార్కు వరకు ఆర్కే బీచ్ నుండి తెన్నేటి పార్కు వరకు మోటారు బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్లారు.



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న నగర ఏసీపీ కింజరాపు ప్రభాకర రావు చిత్రంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకట రమణ తదితరులున్నారు

### విలాసవంతమైన స్కూటర్లలో అగ్రగామి

# వరుణ్ వారి బర్గ్‌మన్ స్ట్రీట్

**విశాఖ మార్కెట్‌లోకి సుజుకి 125 సీసీ స్కూటర్**

**డెలివరీ చేసిన వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్**



విశాఖపట్నం : ద్విచక్రవాహనాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన జపాన్ సుజుకి మోటార్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ అయిన సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆథరైజ్డ్ డీలర్ పద్మజ సుజుకి విశాఖపట్నంలో సరికొత్త 125 సీసీ స్కూటర్ బర్గ్‌మన్ స్ట్రీట్‌ను విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ ఆవిష్కరించారు. వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ మొదటి వాహనం మార్కెట్‌లోకి విడుదల చేశారు.

వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ యువత స్టైల్ మరియు స్పీడ్‌కు అనుగుణంగా దీనిని తయారు చేసినట్లు వారు చెప్పారు. దీనివల్ల తమ స్థానం మరింత పటిష్టం కాగలదని ఆయన చెప్పారు. ఇది కొత్త విభాగాన్ని పరిచయం చేస్తుందన్నారు. దీని ఎక్స్‌షోరూమ్ ధర 70300గా ఉందన్నారు. ఎస్ఇపి టెక్నాలజీ, ప్రకాశవంతమైన ఎల్ఇడి బల్బు, మల్టీ ఫంక్షన్, ఫుల్ డిజిటల్ మీటర్ కాంబీ బ్రేక్ దీని ప్రత్యేకతలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజుకి ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్ మహదేవ్, సుజుకి ఇండియా ఏరియా మేనేజర్ ముఖేష్, పద్మజ సుజుకి జనరల్ మేనేజర్ ప్రసాద్, పద్మజ సుజుకి సిబ్బంది, పాల్గొన్నారు.

### అన్నవరం దేవస్థానం వ్రత విభాగంలో

# స్టోర్ కీపర్ దందా!

- వ్రతానికి, పెళ్లికి వెళ్లినా పాతసామగ్రి ఇస్తున్నారు
- ఇచ్చిన సామగ్రినే మళ్లీ మళ్లీ ఇస్తున్నారని ఆరోపణ
- స్టోర్ కీపర్‌ను సంవత్సరానికి ఒకసారి మారిస్తే బాగుంటుంది
- ఆలయ అధికారుల పర్యవేక్షణా లోపమే కారణమా!?
- భక్తులు, గ్రామస్తుల గగ్గోలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వ్రతముల విభాగం స్టోర్‌లో ఉండే వ్రతం సామగ్రితో వ్రతములే కాకుండా అనధికారికంగా వివాహాలు, ఉపనయనాలు కూడా నిర్వహించడం జరుగుతోంది. దేవస్థానంలో ఏ కార్యక్రమం జరిగినా కార్యక్రమంలో ఉపయోగించే సామాగ్రి వ్రతముల స్టోర్ నుండి తరలించినవే ఉంటాయి. స్టోర్‌లో సామగ్రి జాగ్రత్త పరుచుటకు 300, 800,1500 రూపాయలు వ్రత మండపాల్లో మూడు స్టోర్లు ఏర్పాట్లు, వ్రత విభాగంలో స్టోర్ కీపర్ దందా

వ్రతముల విభాగం స్టోర్‌లో ఉండే వ్రతం సామగ్రితో వ్రతములే కాకుండా అనధికారికంగా వివాహాలు, ఉపనయనాలు కూడా నిర్వహించడం జరుగుతోంది. దేవస్థానంలో ఏ కార్యక్రమం జరిగినా కార్యక్రమంలో ఉపయోగించే సామాగ్రి వ్రతముల స్టోర్ నుండి తరలించినవే ఉంటాయి.

స్టోర్‌లో సామగ్రి జాగ్రత్త పరుచుటకు 300, 800 ,1500 రూపాయల వ్రత మండపాల్లో మూడు స్టోర్లు ఏర్పాటు చేసి ఒక్కొక్క స్టోర్‌కి ఒక్కొక్క పురోహితుడను స్టోర్ కీపర్‌గా గత ఈఓ నాగేశ్వరావు సంవత్సర కాలానికి నియమించడం జరిగింది. ప్రతి సంవత్సరం వ్రత పురోహితులలో అనుభవం కలిగిన వారిలో అర్హులైన అనుభవం ఉన్నవారిని ఒక్కొక్కరికి నియమించవలసి ఉన్నా నేటికీ పాత వారినే కొనసాగిస్తుండడం వెనుక వ్రత విభాగ అధికారులకు మామూళ్లు పర్వం కొనసాగించడం వలనే అని కొంత మంది పురోహితులు వాపోతున్నారు. 300 రూపాయల వ్రతముల స్టోర్ కీపర్ మీద గతంలో అనేక ఆరోపణలు ఉన్నా అతనికే స్టోర్ అప్పజెప్పడం వెనుక అధికారుల అండదండలే కారణం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్రత విభాగంలో పురోహితులు విధుల సమయంలో వివాహాలు, ఉపనయనాలు చేయుటకు వెళ్తుంటారు. వ్రతాలకు వెళ్లే పురోహితులు పళ్లాలు, చెంబులు ఇక్కడ నుండే పట్టుకెళ్తారు. బాధ్యతగా చూడవలసిన స్టోర్ కీపర్లు చోద్యం చేస్తారు. దీనివలన ప్రతీ సంవత్సరం లక్షలాది రూపాయలుతో సామాగ్రి కొనవలసి వస్తోందని వీరి నిర్లక్ష్యం కారణంగా సొమ్ము వృధా అవుతోందని పలు పురోహితులు ఆవేదన వ్యక్తం చెవుతున్నారు. స్టోర్ కీపర్లుగా వ్యవహరించే వారికి జీతం , రోజువారీ భక్తులు ఇచ్చే పారితోషకంతో అదనంగా ఒక డ్యూటీ నుండి రోజుకు 250/- రూపాయిలు చెల్లిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇన్ని అక్రమాలు చేస్తున్నా ఆరోపణలు ఉన్న వ్యక్తినే కొనసాగించడం అతను చెప్పినట్లే వ్రత మండపాలు నిర్వహణ కొనసాగించడం వంటి నియంతృత్వ ధోరణులు జరుగుతున్నాయని కొంతమంది పురోహితులు వాపోతున్నారు. నిత్యం వ్రతములు చేయించుకున్న భక్తుల నుండి వ్రతం సామగ్రి ( పళ్లెములు ,చెంబులు, గ్లాసులు, కుందులు )నల్లగా ఉన్నాయనే విమర్శలు భక్తుల నుండి నిత్యం వినిపిస్తూనే ఉన్నాయి. అయితే గత ఈవో వ్రత మండపాల్లో ఫిర్యాదుల పుస్తకం ఏర్పాటు చేసి భక్తుల నుండి వచ్చిన ఫిర్యాదులకు తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకునే వారు. అయితే ఈవో మారగానే మండపాల్లో పుస్తకం అనేదే కనిపించకుండా పోయింది. వీటన్నింటిపై ఈవో స్వయంగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ప్రతి సంవత్సరం వ్రత పురోహితులలో అనుభవం కలిగిన వారిలో అర్హులైన, అనుభవం ఉన్నవారిని ఒక్కొక్కరికి నియమించవలసి ఉన్నా నేటికీ పాత వారినే కొనసాగిస్తుండడం వెనుక వ్రత విభాగ అధికారులకు మామూళ్లు పర్వం కొనసాగించడం వలనే అని కొంత మంది పురోహితులు వాపోతున్నారు. 300 రూపాయలు వ్రతముల స్టోర్ కీపర్ మీద గతంలో అనేక ఆరోపణలు ఉన్నా అతనికే స్టోర్ అప్పజెప్పడం వెనుక అధికారుల అండదండలే కారణం అని భక్తుల నుండి, గ్రామస్థులు నుండి అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి .వ్రత విభాగంలో పురోహితులు విధుల సమయంలో వివాహాలు, ఉపనయనాలు చేయుటకు వెళు ్తంటారు. వెళ్లే పురోహితులు పళ్లెములు, చెంబులు ఇక్కడ నుండే పట్టుకెళ్తారు. అయితే బాధ్యతగా చూడవలసిన స్టోర్ కీపర్లే వీటిని చోద్యం చేస్తారు. దీనివలన ప్రతీ సంవత్సరం లక్షలాది రూపాయలుతో సామాగ్రి కొనవలసి వస్తుంది. వీరి నిర్లక్ష్యం కారణంగా సొమ్ము వృధా అవుతోందని పలు పురోహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టోర్ కీపర్లుగా వ్యవహరించే వారికి జీతం ,రోజువారీ భక్తులు ఇచ్చే పారితోషకంతో అదనంగా ఒక డ్యూటీ నుండి రోజుకు 250/- రూపాయిలు చెల్లిస్తున్నారు.

అయితే ఇంత జరుగుతున్నా ఆలయ సిబ్బంది ఎవరూ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని గ్రామస్థులు, భక్తులు వాపోతున్నారు.

### విశాఖ ఏజెన్సీలో

# భారీ వర్షాలు

విశాఖపట్నం: విశాఖ ఏజెన్సీలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొన్ని చోట్ల వాగులు పొంగిపొర్లడంతో రహదారులపైకి నీరు చేరింది. దీంతో పాడేరు మండలం ముంచంగిపుట్టులో 115 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

మరోవైపు ఏజెన్సీలో జుడుమా జలాశయానికి భారీగా నీరు చేరడంతో నాలుగు గేట్లను ఎత్తి 9వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.


చదవండి..
చదివించండి..
**విజయభాను**

**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**







Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com